
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 08, ఏప్రిల్ 2025 16 పేజీలు





# రారాజైన.. రామయ్య

పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

రామయ్య సేవలో తరించిన మంత్రి తుమ్మల

వేడుకలు చూసి పులకరించి తరించిన భక్తజనం

శ్రీరామ జయ రామ నామస్మరణతో మారుమ్రోగిన మిథిలాస్టేడియం

ముక్కోటి దేవతల దీవెనలతో కొనసాగిన పట్టాభిషేక క్రతువు

నవమి వేడుకలను సమర్ధవంతంగా నిర్వహించిన కలెక్టర్, ఎస్పీలకు మంత్రి కితాబు

## కల్యాణ రాముడికి వైభవోపేతంగా పట్టాభిషేకం

భద్రాచలం ప్రభాతవార్త : జగత్ రక్షకుడు ... ధర్మ సంస్థాపకుడు .. లోకకళ్యాణ కారకుడైన భద్రాద్రి రామయ్య పట్టాభిషేకం మహోత్సవం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మిథిలాస్టేడియం నందు ఏకశిల్పాకళావేదిక మండపంలో సోమవారం వైభవోపేతంగా జరిగింది. ముక్కోటి దేవతల సాక్షిగా జగధభిరాముడిని పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించి రారాజుగా ప్రకటించడం జరిగింది. దేవస్థాన ఆవరణలోని మిథిలా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలను ఆశేష భక్తజనం అత్యంత భక్తిభావంతో కన్నులారా వీక్షించి తరలించారు.రామయ్య రాజదర్పంతో రారాజుగా భక్తులను కనువిందు చేశాడు. రాజఠీవితో కనిపించిన రామయ్యను చూసిన భక్తులు పులకించి జై శ్రీరాం జైజై శ్రీరాం అంటూ నామజపాన్ని స్మరించి తరించారు.





2వ పేజీలో...

గత హామీలపై నోరు మెదపని ముఖ్యమంత్రి

సీఎం నోట పలకని భద్రాద్రి అభివృద్ధి

పాకులాటకే పరిమితమైన ఎమ్మెల్యేల తీరు

సీఎం పర్యటనను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన ఎమ్మెల్యేలు

భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని సమస్యలపై నివేదిక ఇచ్చారా ..?

భద్రాద్రిలో బాహుబలి కరకట్ట ఏమైంది ..?

సరిహద్దు సమస్యలపై ఇచ్చిన హామీ ఏమైంది..?

దక్షిణ అయోధ్య అభివృద్ధిపై స్పష్టతేది ..?



16వ పేజీలో...

# సీఎం సారు వచ్చారు.. వెళ్లారు..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు

# పెదవాగు మరమ్మతులకు.. రూ.17 కోట్లు

అశ్వారావుపేట-ప్రభాతవార్త
ధ్వంసమైన పెదవాగు రిజర్వాయర్ మరమ్మతులకు తక్షణ సాయంగా రూ.17కోట్లను మంజూరు చేస్తూ గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జిఆర్ఎంబి) సమావేశం అత్యవసర ఏర్పాట్లు చేసింది. సోమవారం ఢిల్లీలో ఈమేరకు ఉన్నతస్థాయి



2వ పేజీలో...

తన వాటా ఇచ్చేందుకు ఏపి సిద్ధం

రానున్న సీజన్‌కి సాగునీరందించేలా ప్రణాళిక

యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు

నేడు రాష్ట్రస్థాయిలో స్రూటినీ

జిఆర్ఎంబి సమావేశంలో వర్క్ఆర్డర్ ఆమోదం

ఢిల్లీలో మకాంవేసి సాధించిన జలగం

# రారాజైన రామయ్య

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీసీతారామచంద్ర మహాప్రభువులవారికి పట్టాభిషేకం అంగరంగవైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో కళ్యాణం జరుపుకున్న వేదికపైనే సోమవారం రామచంద్రమూర్తి పుష్యమి పర్వదినాన పట్టాభిషిక్తుడైయ్యాడు. తెల్లవారుజామునే శ్రీస్వామి వారి ఆలయంలో అర్చకస్వాములు ఆరాధన నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు - హవనములు, 8.30 నిమిషాలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వస్వామి సర్వదర్శనాన్ని అందించారు.క్రతువులో భాగంగా పవిత్ర నది జలాలతో స్వామి వారి పాదుకలకు భద్రుని కోవెలలో ప్రత్యేక స్నపనం నిర్వహించారు. పవిత్ర నది జలాలతో ఉన్న కలశాలను శిరస్సు పై ధరించి అర్చకులు అగ్రభాగాన నడువగా, వేదపండితులు, మంగళవాయి ద్యాల నడుమ పట్టాభిషేకం జరిగే మిథిలా స్టేడియంలోని ఏకశిల్పకళ్యాణమండపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు తీసుకుని వచ్చారు. ముందుగా పుష్కరపట్టాభిషేక మహోత్సవానికి ఎటువంటి విఘ్నాలు కలుగకుండా విశ్వక్సేన పూజను నిర్వహించారు. అనంతరం పుణ్యాజలాలను తీసుకుని వచ్చి స్వామి వారి ఆభరణాలను,ఆయుధాలు,వేదికకు స్థలశుద్ధి,ద్రవ్యశుద్ధి నిమిత్తం పుణ్యాహావచనం నిర్వహించారు. ఛతుర్వేదాలను వేదపండితులు పటించారు. ఈ మహోత్సవాలకు మరింద దివ్యత్వాన్ని కలిగించే విధముగా ఛతుర్వేదహవనములు, ఆగమోక్తములైన ఐదు విధాల ఇష్టిహోమములు, "తొమ్మిది రోజులు ఋత్వికులచే వివిధ పారాయణములు, 12 కుండములతో శ్రీరామాయణము సంపూర్ణమగా, శ్రీరామ షడక్షరీసంపుటితంగా, నారాయణష్టాక్షరీ మంత్రోహోమ సమన్వితంగా జరిగాయి. ఈ సందర్భంగా వేదపండితులు పట్టాభిషేకం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం పట్టాభిషేకం వీక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు.

ముందుగా శ్రీస్వామి వారికి బంగారు పాదుకలు సమర్పించగా,అనంతరం విశ్వక్సేనుడు అధిపతి అయిన రాజముద్రికను సమర్పించారు. సుదర్శనుడు అధిపతి అయిన రాజదండం,ఛామరం,ఛత్రం,ఖడ్గం,వెండి విసనకర్ర,మణిరత్న మాలిక సమర్పించి చివరిగా బంగారు కిరీటాన్ని ధరింపజేశారు. తరువాత ముత్యాల హారాన్ని సీతమ్మ వారికి సమర్పించగా,తన మెడలో ఉన్న హారాన్ని సీతమ్మవారు ఆంజనేయుడికి సమర్పించినట్లు అర్చకులు తెలియజేస్తూ పట్టాభిషేక ఘట్టాన్ని పూర్తి చేశారు. భక్తరామదాసు చేయించిన పచ్చలపతకం,శ్రీరామమాడ,చింతాకుపతకం ధరింపజేసి కుంభహారతి,నక్షత్ర హారతులను స్వామి వారికి సమర్పించి సంప్రోక్షణ గావించారు. కళ్యాణం లేదా పట్టాభిషేకం గడియలు ముగిసిన తరువాత ఆకాశం మేఘావృతం అయ్యి చిరుజల్లులు కురవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సోమవారం సాయంత్రం సమయంలో భద్రాచలం నందు ఆకాశం ఒక్కసారిగా మేఘావృతం అయ్యి చిరుజల్లులతో రాముల వారి పట్టాభిషేక కార్యక్రమాన్ని ముక్కోటి దేవతలు ఆశీర్వదించినట్లుగా కొనసాగింది.

**-రామయ్య సేవలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరులు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరిగే శ్రీసీతారామ పట్టాభిషేక మహోత్సవానికి హాజరయ్యారు. ముందుగా భద్రాచలం రామాయలంకు చేరుకున్నారు. గవర్నర్‌కు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రాలు, మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. దేవస్థానంలోకి ప్రవేశించిన గవర్నర్‌కు అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మిథిలాస్టేడియంకు చేరుకున్నారు. మిథిలా ప్రాంగణానికి శిరస్సు పై రామయ్యకు సమర్పించే పట్టు వస్త్రాలను తీసుకువచ్చి వేదపండితులకు సమర్పించారు. పట్టాభిషేక క్రతువును వీక్షించారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ శివనాయక్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రోహిత్‌రాజు, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, రామాలయ కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు,దేవస్థాన ఏఈఓ శ్రావణ్‌కుమార్, అర్చక స్వాములు,వేద పండితులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**-నవమి వేడుకలను సమర్థవంతంగా నిర్వహించిన కలెక్టర్, ఎస్పీలకు మంత్రి కితాబు**

భద్రాచలంలో 9 రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలైన శ్రీరామనవమి, పట్టాభిషేకం మహోత్సవాలు దిగ్విజయం కావడం పట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీల పనితీరును రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ప్రత్యేకంగా కొనియాడారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలకు చేపట్టిన చర్యలను ప్రశంసించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని, భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మలు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని,ఈ తరుణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని పేర్కొన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

# పెదవాగు మరమ్మతులకు రూ.17కోట్లు

(మొదటి పేజీ తరువాయి..)



నిర్ణయాలు జరిగినట్లు ఓ ప్రముఖ టివి ఛానల్ స్క్రోలింగ్ ఇచ్చింది. ప్రాజెక్ట్ తక్షణ ప్రక్షాళణకు ఎంత ఖర్చయినా.,అందులో ఎపి ప్రభుత్వం 85శాతం అలానే 15శాతం దామాషాలో తెలంగాణాలు భరించాలనేది రాష్ట్ర విభజన చట్టంలోనే నిర్దేశించిన విషయం మరోమారు చెప్పక్కర్లేదు. చిక్కంతా ఇక్కడే వచ్చి పడింది. గత ఏడాది జూలై 18 రాత్రి సంభవించిన పెను విపత్తుకు ఈ మహా కట్టడం నేలకూలింది. ఐతే పైన ప్రస్తావించిన ఇరు రాష్ట్రాల మంజూరు నిష్పత్తి అంశం పునర్నిర్మాణానికి సవాల్‌గా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ సర్కార్ ఏకంగా 85శాతం వాటాని మంజూరు చేయాల్సి ఉన్నందున సహజంగానే విఘ్నాలు పుట్టుకొచ్చాయి. నిజానికి 2014 రాష్ట్ర విభజన దరిమిలా ఈ సాగునీటి సంపదని 85:15 నిష్పత్తిలో పంచారు. ఎపిలో 18వేల ఆయకట్టు ఉంటే తెలంగాణాలో కేవలం 2వేలు మాత్రమే ఉన్నందున ఇద్దరికీ పెద్దమనిషి మాదిరి., గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ పరిధిలోకి దీన్ని తీసుకువచ్చారు. అయినప్పటికీ ఏ కారణంచేతనో తెలియదు గానీ.,ఎపి వారు తన 85శాతం వాటాని ఇవ్వడానికి సుముఖంగా లేరని తేలిపోయింది. ఇదేదో గాలి వార్త కాదు. మాజీ మంత్రి జలగం ప్రసాదరావు సారథ్యంలో ఈమధ్య ఈ ప్రాజెక్ట్ దుస్థితిని చూడ్డానికి వచ్చిన జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యులు జటోత్ హుస్సేన్‌నాయక్ సమక్షంలోనే ఇరిగేషన్ ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి స్వయంగా చెప్పడాన్ని మనం మరచిపోరాదు. బహిరంగ సభావేదికమీద ఆయన మాట్లాడుతూ.,ఆంధ్రావారు మంజూరీ విషయంలో అవస్థలు పెడుతున్నారని గుమ్మడవల్లి ప్రాంగణంమీద రెడ్డి వెల్లడించడం మనమంతా విన్నాం. దీన్నిబట్టి చూస్తే ఈ మరమ్మతు విషయంలో అత్యధికంగా 85శాతం వాటా ఇవ్వాల్సిన ఎపి ని ఒప్పిస్తే తప్ప పనికాదనేది తేటతెల్లమైంది. ఇందులో ఎవరు ఏరకమైన అభిప్రాయాలు వ్యక్తం చేసినా ఎపి వాటా లేనిదే పనికాదనేది నిరి వ్వాదాంశం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే..,18.07.2024 తేదీన ప్రాజెక్ట్ నాశనమైతే.,ఇన్నాళ్ళూ లేని ప్రగతి ఈరోజే ఎందుకు వచ్చిందనే దాన్ని గమనించాలి. మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ప్రత్యేక శ్రద్ధతో జాతీయ స్థాయిలో విషయాన్ని కదిలించారనే విషయాన్ని చెప్పడానికి సంకోచించక్కర్లేదు. ఇదేదో ముఖ స్తుతి కానేకాదు. ఎస్‌టి కమీషన్‌ని ఇక్కడికి తీసుకువచ్చి సమస్యని జాతీయస్థాయిలో ప్రతిబింబించేలా జలగం కష్టపడ్డారు. ఢిల్లీలోనే మకాంపెట్టి మరీ తీవ్రతను తెలియజెప్పారు. దీంతో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకి ఓ అడుగు వేయక తప్పింది కాదు. ఎట్టకేలకు సోమవారం అత్యున్నతస్థాయి డెలిగేట్స్ కూర్చుని, ఎపి ప్రభుత్వాన్ని కూడా నిద్రలేపి ప్రస్తుతానికి రూ.17కోట్ల నిధులు సమకూర్చారు. తక్షణ మరమ్మతులు చేపట్టి రానున్న వ్యవసాయ సీజన్‌కి నీరందించేందుకు జాతీయ స్థాయిలో ఏర్పాట్లు జరగడం ముదావహం. ఇదే విషయమై అశ్వారావుపేట ఐబి డిఈఈ కృష్ణ నేతృత్వంలో ఈరోజు (మంగళవారం) హైద్రాబాద్‌లో స్క్రూటినీ చేస్తున్నారు. ఆయనే స్వయంగా ప్రభాతవార్తకు విషయాన్ని చెప్పారు. గరిష్ఠంగా ప్రస్తుత మరమ్మతులకు రూ.18కోట్ల నిధులు విడుదల అవుతాయని కృష్ణ వెల్లడించారు. ఐతే ఇదే అంతిమం కాదని ఇప్పుడున్న మూడు క్రస్ట్‌గేట్ల స్థానే మరో రెండు పెంచి మొత్తం 5 గేట్లతో పునర్నిర్మాణం చేయడానికి రూ.100 కోట్లతో అంచనాలు తయారవుతున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. ఇప్పుడున్న మాన్యువల్ సిస్టం మార్చి రేడియల్ టెక్నాలజీతో క్రస్ట్‌గేట్ల డిజైన్ చేస్తున్నామని కూడా కృష్ణ వివరించారు. ఏది ఏమైనా ఇది మంచి పర్యవసానం. చూద్దాం రైతుకి అంతా మంచే జరగాలని కోరుకుందాం.

# విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మండల కేంద్రాలలో ప్రతి క్వార్టర్ కెరీయర్ గైడెన్స్ పై అవగాహన కల్పన**

**గ్రామాలలో రీడింగ్ రూమ్స్ నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలి**


**ఖమ్మం, ఏప్రిల్ 07, ప్రభాత వార్త :**




8వ తరగతి నుంచి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైబ్రరీ, రీడింగ్ రూమ్స్, మా పాప మా ఇంటి మణిదీపం, సన్న బియ్యం, తదితర వాటిపై జిల్లా అధికారులతో సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే పిల్లలకు కెరీయర్ గైడెన్స్ అందించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 8వ తరగతి నుంచి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు, వాటి నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పంచాయతీ శాఖ పరిధిలో పారిశుధ్య కార్మికులందరికీ ప్రమాద బీమా తప్పనిసరిగా చేయించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ స్టాఫ్ కు భీమా కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆడ పిల్లలకు పోస్టాఫీసు సుకన్య సమృద్ధి యోజన క్రింద ఖాతా ఓపెన్ చేయించాలని అన్నారు. సన్న బియ్యం లబ్దిదారులు కూడా ఆడపిల్ల పుట్టిన కుటుంబంలో ఉంటే అధికారులు వారితో భోజనం చేసి రావాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ కార్మికుడికి ఘన నివాళులు

**ముదిగొండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**



ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన గ్రానైట్ కార్మికుడు కనపర్తి లక్ష్మయ్య(53) కు సోమవారం అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు, వెంకటగిరి క్రాస్ రోడ్డు సమీపంలోని ఓ ప్రైవేటు గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తూ మృత్యువాత పడ్డాడు, అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కింద పడిపోయిన వెంటనే పక్కనే ఉన్న సహచర కార్మికులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అప్పటికే లక్ష్మయ్య మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు, మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు శవ పంచ నామ నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామం సువర్ణపురం తరలించారు. మృతుడు భార్య కనపర్తి పార్వతి, ఏకైక కుమారుడు కనపర్తి రామకృష్ణ, కుమార్తె పాశం అపర్ణ కుటుంబ సభ్యులను పలువురు రాజకీయ నాయకులు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, ముదిగొండ మాజీ జెడ్పీటిసి పసుపులేటి దేవేందర్, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# యర్రా శ్రీకాంత్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభ సైతం నివాళి: తమ్మినేని
- మధురై నుంచి ఖమ్మం చేరిన శ్రీకాంత్ భౌతిక కాయం
- ప్రకాశ్ నగర్ నుంచి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి
- పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- శ్రీకాంత్‌కు నివాళులు అర్పించిన సీపీఐ (ఎం) నేతలు తమ్మినేని, పోతినేని, నున్నా, మచ్చా, ఎంపీ వద్దిరాజు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, మాజీ ఎమ్మెల్యే సండ్ర, సీపీఐ నేతలు బాగం

ఖమ్మం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :





సీపీఐ (ఎం) అఖిలభారత 24వ మహాసభల ప్రతినిధిగా మధురై వెళ్లి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన సి పి యం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి పలువురు నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. మధురై లోని అపోలో ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం ఖమ్మం చేరుకుంది. పార్టీ శ్రేణులు 2బైక్ ర్యాలీగా ప్రకాష్ నగర్ నుంచి చర్చి కాంపౌండ్ మీదుగా మమత హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడ బాడీ డీకాంపోజ్ కాకుండా రసాయన చర్యలు పూర్తయ్యాక తిరిగి 2బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి భౌతికకాయాన్ని తీసుకొని వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ఓ గంటపాటు భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు, సీపీఐ (ఎం) కార్యకర్తలు, శ్రీకాంత్ అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... ప్రజా ఉద్యమాలకు, సీపీఐ (ఎం) పార్టీకి యర్రా శ్రీకాంత్ మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) అఖిలభారత 24 మహాసభలతో పాటు పార్టీ కేంద్ర కమిటీ ఆయన మృతికి సంతాపం తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ తరఫున మరోసారి నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంతాప సభ అనంతరం శ్రీకాంత్ భౌతికకాయాన్ని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని తన స్వగృహానికి 2బైక్ ర్యాలీగా తీసుకొని వెళ్లారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి
- ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష

ఖమ్మం, ఏప్రిల్ 07, ప్రభాత వార్త :ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రాధాకృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు



ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఘర్షణ

- ఉరివేసి చంపిందని ఫిర్యాదు

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

అనుమానం పెనుభూతమైంది, సహజీవనం ఉందని పసిగట్టారు, ఇరువురు మధ్యస్వల్ప ఘర్షణ జరిగింది, ఈ నేపథ్యంలో ఉరివేసి చంపిందని పోలీసులకు ఫిర్యాదు అందింది, సోమవారం ఖమ్మం జిల్లా కానాపురం హవేలీ పోలీసు స్టేషన్లో ఫిర్యాదును స్వీకరించిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రగడవరం గ్రామం చింతలపూడి మండలం ఏలూరు జిల్లాకు చెందిన కోసన రవి ప్రసాద్ (53) ఈ ఘర్షణలో మృతి చెందాడు, గత మూడు సంవత్సరాల క్రితం మణికంఠ లావణ్య భర్త శ్రీనివాసరావు (35) తో సూరంపల్లి గ్రామం ఏలూరు జిల్లా ఆమెతో పరిచయం ఏర్పడింది, ఇట్టి విషయంలో గొడవ జరగదా ఆమె భర్త శ్రీనివాసరావు వేర్వేరుగా నివసిస్తున్నారు, ఐదు నెలల క్రితం రవి ప్రసాద్ తో కలిసి ఖమ్మం రోడ్ నెంబర్ నాలుగు నేతాజీ నగర్ కు వచ్చి సహజీవనం చేస్తూ ఉంటున్నారు, ఇదే క్రమంలో వారి మధ్య అనుమానంతో రవి ప్రసాద్ లావణ్య ఘర్షణ పడినట్లు పేర్కొన్నారు,, లావణ్య మద్యం మత్తులో ఉన్న ప్రసాదను చంపిందని మృతుడు కుమారుడు కోసన పునీత్ సాయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,




# 14వ డివిజన్లో పర్యటించిన కమిషనం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల సంయుక్త పర్యటనలో భాగంగా 14వ డివిజన్‌లో సోమవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా వర్షపు నీరు, వాడిన నీరు సమర్ధవంతంగా వెళ్లేందుకు తగిన కాలువలు లేని ప్రదేశాలను పరిశీలించి. అవసరమైన చోట్ల కాలువలు లేవు ఆ వివరాలను సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు తనకు తెలియజేయాలని సూచించడం జరిగింది. కాలువల నిర్మాణంలో నీరు ఎక్కడా నిల్చిపోయే అవకాశం లేకుండా సరైన డిజైన్‌తో చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న కాలువలను శుభ్రం చేయాలని, వాటిలో నీరు ప్రవహించేలా నిర్వహణ జరపాలని సూచించారు. శానిటేషన్ పనుల పురోగతిని పరిశీలించాము. ఈ పనులు సక్రమంగా, పక్కా ప్రణాళికతో నిర్వహించాలనీ శానిటేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# అశ్రునయనాలతో కనపర్తి లక్ష్మయ్య అంతిమ వీడ్కోలు

- సువర్ణపురంలో గ్రానైట్ కార్మికుడికి ఘన నివాళులు

ముదిగొండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన గ్రానైట్ కార్మికుడు కనపర్తి లక్ష్మయ్య(53) కు సోమవారం అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు, వెంకటగిరి క్రాస్ రోడ్డు సమీపంలోని ఓ ప్రైవేటు గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తూ మృత్యువాత పడ్డాడు, అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కింద పడిపోయిన వెంటనే పక్కనే ఉన్న సహచర కార్మికులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అప్పటికే లక్ష్మయ్య మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు, మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు శవ పంచ నామ నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామం సువర్ణపురం తరలించారు, ఈ సమాచారం తెలిసిన వెంటనే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద ఎత్తున బంధువులు స్నేహితులు తరలి వచ్చి గ్రానైట్ కార్మికుడికి ఘన నివాళులర్పించారు, కడసారి చూడడానికి పెద్ద ఎత్తున రాజకీయ నాయకులు పూర్వ విద్యార్థుల సైతం హాజరై కన్నీటి పర్యంతం అయ్యారు , గ్రామ పురవీధుల్లో బాణాసంచా కాలుస్తూ ఊరేగింపుతో లక్ష్మయ్య అమర్ రహే, కార్మికుడు కర్షకుడు కన్నీటి బొట్టుతో మేళతాళాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు, మృతుడు భార్య కనపర్తి పార్వతి, ఏకైక కుమారుడు కనపర్తి రామకృష్ణ, కుమార్తె పాశం అపర్ణ కుటుంబ సభ్యులను పలువురు రాజకీయ నాయకులు పరామర్శించి ఓదార్చారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, ముదిగొండ మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేందర్, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు,

# టీఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన హరిప్రసాద్

సారపాక, ప్రభాతవార్త :

జనవరి 31న లో జరిగిన గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో మళ్లీ వరుసగా రెండవసారి టీఎన్‌టీయూసీ మిత్రపక్షాలను గెలిపించిన విషయం విధితమే. ఈ తరుణంలో తొలి విడతలో 12 మందితో కార్యవర్గం ఏర్పాటుచేసి యాజమాన్యానికి సమర్పించారు. యాజమాన్యం టీఎన్‌టీయూసీ మిత్రపక్షాలను గుర్తిస్తూ యాజమాన్య ప్రతినిధులు శ్యామ్ కిరణ్ , జీఎం (హెచ్ఆర్), శైలేంద్ర సింగ్ (యూనిట్ హెడ్) చేతుల మీదుగా గుర్తింపు పత్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటి రెడ్డికు అందజేశారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షులుగా కనకమేడల హరిప్రసాద్ ప్రమాణస్వీకారం చేయగా, ప్రధాన కార్యదర్శిగా కర్రి రాజేంద్రప్రసాద్, సెక్రటరి జనరల్ ముక్కు జీవన్‌రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రెడ్డెం నర్సింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌లుగా చిలంకూరి సంజీవరావు,పిడుగు కొండలరావు,గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సెక్రటరిగా పోటు నరేష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా పుప్పాల



వెంకటేశ్వర్లు, ఛీఫ్ జాయింట్ సెక్రటరిగా సముద్రాల అనిల్‌కుమార్, ట్రెజరర్‌గా ఎస్కే నాగూల్‌మీరాలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవంలో టీఎన్‌టీయూసీ మిత్రపక్షాల చైర్మన్ గల్లా నాగభూషయ్య, రాష్ట్ర నాయకులు చావ మహేశ్వర్ రావు, హెవీ వాటర్ ప్లాంట్ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాస రావు,సీనియర్ కార్మిక నాయకులు గొలమారి రత్నా రెడ్డి, టీడీపీ నాయకులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, కాకర్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దుగ్గెంపుడి సేషిరెడ్డి, మైనార్టీ నాయకులు అజీజ్ మిత్రపక్షాల నాయకులు, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌ను సన్మానించిన ఐఆర్‌సీఎస్



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 30వ తేదీ నుంచి జరుగుతున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన శ్రీరామచంద్రుడు పట్టాభిషేక మహోత్సవానికి అధికార లాంఛనాలతో పట్టువస్త్రాలు సమర్పించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన, పేద మారుమూల ప్రజల సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ తరుపున ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని 06 .11.2024 నుండి 15.02.2025 వరకు నిర్వహించి 168 గ్రామాలు, 12 మండలాల్లో గల 1075 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పూర్తి సహకారంతో కంటి చూపు అందించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. సంతృప్తి వ్యక్తం చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారి సేవలను అభినందించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో వి.శ్రీనివాసరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వై. సూర్యనారాయణ, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ జి.రాజారెడ్డి, ట్రెజరర్, గాలీబ్ (కొత్తగూడెం శాఖ), జి.సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో కాలనీలు

## -స్థానిక సంస్థలపై సిపిఎం ఇంటింటి సర్వే

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని 20 వార్డులలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. అందులో భాగంగా 14వ వార్డు అశోక్ నగర్ కాలనీలో సోమవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ప్రభుత్వం మారినా తమ బ్రతుకులు మారలేదని గత అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డు మంజూరు కాలేదని, గ్రామసభలో పేరు చదివిన రేషన్ షాప్ కు వెళ్లి అడిగితే పేర్లు రాలేదని చెబుతున్నారని, సర్వే బృందం వద్ద ప్రజలు తమ ఆవేదనను వెలిబుచుకున్నారు. వృద్ధాప్య,వితంతు పింఛన్ల కోసం గతంలో అనేకసార్లు అధికారులకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు కొత్త ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో కూడా దరఖాస్తులు చేసుకున్నామని, కానీ నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని వాపోయారు. కాలనీలో అపరిష్కృతమైన సమస్యలు ఉన్నాయని పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. కరెంటు స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని వారు కోరారు. కాలనీలో సైడ్ కాలువలలు పూడిక తీయమని పదేపదే గ్రామపంచాయతీ అధికారులను కోరిన ఫలితం లేకుండా పోతుందని డ్రైన్ పూడిక తీయడం లేదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ కాలనీలలో తీవ్రమైన సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం,అధికారులు వైఫల్యం చెందుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే రానున్న కాలంలో సిపిఎం ప్రజలను కదిలించి ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి.సతీష్ బాబు, శాఖా కార్యదర్శి గోవర్ధన, ఝాన్సీ సభ్యులు సరోజినీ, సుశీల,రమణ, జానకమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన బ్రహ్మోత్సవాలు

బూర్గంపహాడ్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త:



బ్రహ్మోత్సవాలలోని చివరి రోజు సోమవారం రెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఉదయం ద్వారా తోరణం ధ్వజ కుంభ ఆరాధనలు శ్రీ లక్ష్మి హోమము మహా పూర్ణాహుతి మూర్తి కుంభ ఉత్వాసన కుంభ ప్రోక్షణ శ్రీ చక్రస్నానం (అవబృంద స్నానం) గోదావరి నదికి మహిళా భక్త బృందంతో కాలినడకన వెళ్లి చక్ర స్నానం ఆచరించారు, నివేదన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం 4 గంటలకు ధ్వజ ఉద్వాసనం శ్రీ పుష్పయాగం ద్వాదశ ఆరాధనలు, సప్తవరణం మహాదాశీర్వచనం, అనంతరం స్వామివారిని సతీసమేతంగా పవళింపు సేవ గావించారు. ఉత్సవ పరి సమాప్తి తో ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొపాటి కృష్ణమూర్తి , మొండిద్దుల వెంకటేశ్వర రెడ్డి,ఎడమ కంటి పిచ్చిరెడ్డి ,పాలెం లక్ష్మిరెడ్డి, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి , రామకృష్ణ బూసి రెడ్డి వీరారెడ్డి, మారం రామాంజి రెడ్డి, సింగం రెడ్డి అంకిరెడ్డి సోము వెంకటసుబ్బారెడ్డి, సోము పిచ్చిరెడ్డి , గంగాధర్ రావు, పాల్గొన్నారు.



# యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చర్ల, ప్రభాతవార్త :



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చర్ల ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ చైర్మన్ పరుచూరి రవికుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సంఘ పరిధిలో ల రైతులు రబి ధాన్యంను చర్ల కొనుగోలు కేంద్రంలో అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాకు రూ.500లు బోనస్ ఇవ్వనుందని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2320లు, దొడ్డు రకం వడ్లకు క్వింటాకు రూ.2300లు, ప్రభుత్వం ధర ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్.లావణ్య, ఏఈవోలు ఎం.డీ.అఫ్రీద్, ఏ.రామకృష్ణ, సంఘ కార్యదర్శి ఎస్డీ జిలాని, రైతులు మేడిచర్ల సత్యనారాయణ, ముత్యాల విశ్వేశరరావు, ముత్యాల సంపత్, శీలం కృష్ణ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.




# కంచర్ల గోపన్న సేవా సమితి వారి ఆధ్వర్యంలో సంచార ప్రసాద వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గత 11 సంవత్సరాలుగా ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలో శ్రీరామనవమి మరుసటి రోజు జరిగే శ్రీ రామ పట్టాభిషేకం సందర్భంగా కంచర్ల గోపన్న సేవా సమితి ఆధ్వర్యంలో భక్తుల వద్దకు వాహనాల ద్వారా నేరుగా వెళ్లి ప్రసాద వితరణ చేయడం జరుగుతోంది. ఈ తరుణంలో సోమవారం రామాలయ పరిసర ప్రాంతాల్లో 2500 మందికి దద్దోజనం,పులిహోర,వాటర్ ప్యాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ జీ.వి.వి. సుదర్శన్ రావు,సీనియర్ డాక్టర్ ఏఎస్ఆర్ చంద్ర ప్రసాద్‌లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కంచర్ల గోపన్న సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దగ్గుపాటి విజయ గోపాల్, సభ్యులు బచ్చు ప్రసాద్,జగదీష్ దంపతులు, సీనియర్ పాత్రికేయులు వెలది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సబ్‌జైలును పరిశీలించిన జైల్స్ రాష్ట్ర డీజీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ప్రత్యేక సబ్‌జైలును తెలంగాణ రాష్ట్ర కారాగార శాఖ డీజీ డా.సౌమ్యమిశ్ర పరిశీలించారు.భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన సీతారాముల కళ్యాణానికి హాజరయ్యేందుకు వచ్చిన



ఆమె ముందుగా భద్రాచలంలోని ప్రత్యేక సబ్‌జైలును తనిఖీ చేశారు. జైలు వద్దకు చేరుకున్న ఆమెకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జైలు ఆవరణంలో ప్రశంతత వాతావరణాన్ని ఆస్వాదించారు. ఖైదీలకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్‌ను అభినందించారు. ఆమె వెంట వరంగల్ రేంజ్ డీఐజీ ఎం.సంపత్, పలువురు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రగాడనే నెపంతో వృద్ధుడు హత్య..?

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మంత్రగాడనే నెపంతో ఒక వృద్ధుడిని హత్య చేసి చెరువులో పడేసిన సంఘటన ఆల్యస్యంగా వెలుగులోకి వచ్చింది. దుమ్ముగూడెం మండల పరిధిలోని జెడ్.వీరభద్రాపురం గ్రామానికి చెందిన కొమరం రాముడు (65) మార్చి 11వ తేదీ నుంచి కనపడడం లేదని కుటుంబసభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇండ్ల వద్ద వెతక సాగారు. కానీ అతని జాడ తెలియకపోవడంతో మార్చి 15వ తేదీ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో కొమరం రాముడు అదృశ్యం అయినట్లు కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తుండగా .. ఇద్దరు వ్యక్తులు కొమరం రాముడిని మంత్రగాడనే నెపంతో హత్య చేసి గ్రామసమీపంలోని చెరువులో పడేసినట్లుగా తెలిసింది. దీంతో దుమ్ముగూడెం పోలీసులు హత్యకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు.

## జాతీయ జెండాకు ఘోర అవమానం...

### - మున్సిపల్ కార్యాలయంలో చెత్తకుప్పలో త్రివర్ణ పతాకం

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



మన దేశ ఉనికి, ఔన్నత్యం, శాంతి, ప్రేమ, స్నేహభావం, మన సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాలను చాటిచెప్పే త్రివర్ణ పతాకాన్ని అందరూ కళ్లకు అద్దుకొని గుండెలో పెట్టుకుంటారు. మన దేశానికి స్వాతంత్య్రం రావడానికి స్వాతంత్య్ర సమరయోధులు చేసిన పోరాటం, త్యాగం, వారి ప్రాణ త్యాగాలకు సాక్ష్యంగా ఈ జెండా నిలుస్తుంది... అలాంటి జాతీయ జెండాకు ఘోర అవమానం జరిగింది. చెత్తకుప్పలో త్రివర్ణ పతాకాన్ని పడేసి ఆ జెండాకు ఉన్న గొప్పతనాన్ని కాళ్లకింద తొక్కినట్టైంది... ఇదెక్కడని అనుకుంటున్నారా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో వాష్‌రూమ్ పక్కన చెత్తకుప్పల్లో ఈ త్రివర్ణ పతాకాన్ని పడేశారు. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో చదువు లేని వారు ఇలా చేశారంటే ఏమో అనుకోవచ్చు కానీ మంచిగా చదువులు చదువుకొని సర్కార్ కొలువుల్లో ఉన్న వారే ఇలా చేయడం ఏంటని ప్రజలు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టర్‌ను కోరుకుంటున్నారు.

## వేతన ఒప్పందానికి సంబంధించిన జబల్పూర్ హైకోర్టు కేసు...

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

మన 11వ వేతన ఒప్పందాన్ని సవాలు చేస్తూ కొంతమంది కోల్‌ఇండియా అధికారులు గతంలో జబల్పూర్ తదితర హైకోర్టుల్లో కేసులు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.సోమవారం జబల్పూర్ హైకోర్టు డివిజన్ బెంచ్ ముందు వాదోపవాదాలు జరిగాయని, అధికారులు వేతన సవరణ సంబంధిత విషయంలో, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ గత మార్చి నెలలో ఒక కమిటీని నియమించింది.ఈ కమిటీ రెండు నెలల్లో తమ నివేదికను కోర్టుకు సమర్పించాలని, కోర్టు ఈరోజు ఆదేశాలు జారీ చేసినట్లు తీటీటీ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమలై ఇంచార్జ్ ..కొత్తకాపు లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్ మీడియాకు వివరాలను విడుదల చేశారు.

## శభాష్ బాగా కంట్రోల్ చేశారు..

### - కలెక్టర్, ఎస్పీలకు మంత్రి తుమ్మల అభినందన

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఆదివారం జరిగిన శ్రీసీతారాముల కళ్యాణం విజయవంతం కావడంలో ప్రముఖ పాత్ర వహించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లను మంత్రి తుమ్మల అభినందించారు.సోమవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక కోసం హెలిపాడ్ వద్ద మంత్రి తుమ్మల కలెక్టర్, ఎస్పీలకు ఒకేసారి షేక్ హ్యాండ్ ఇచ్చి దగ్గరకు తీసుకున్నారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా, ముఖ్యమంత్రి కళ్యాణంలో పాల్గొన్నా... ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, నెల రోజులు ముందునుండే అధికారులను సమన్వయం చేయడం కారణంగానే కళ్యాణం విజయవంతం అయిందని మంత్రి మెచ్చుకున్నారు.

## కార్మికోద్యమ శిఖరం బీటీ రణదీవే

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



కార్మిక ఉద్యమం పితామహుడు బీటీ రణదీవే ఆశయ సాధన కోసం ఆయన కన్న కలల సాకారం కోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డి వీరన్న, సూరం ఐలయ్య, భూక్య రమేష్ పిలుపునిచ్చారు.నేడు స్థానిక సింగరేణి అడ్డాల మీద అమరజీవి కామ్రేడ్ బిటి రణదీవే వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరన్న, ఐలయ్య, రమేష్ మాట్లాడుతూ... కార్మిక ఉద్యమం నిర్మాతల్లో ఒకరైన బీటీ రణదీవే కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశాడని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రైవేటు యాజమాన్యాలు నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కుల కాలరాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ బీటీ రణదీవే అని వారు అన్నారు. ఆనాడు బి.టి. రణధీర ఇచ్చిన పిలుపులో భాగంగా భారతదేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం కార్మికుల హక్కుల కోసం సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర ఉందన్నారు. ఆ చరిత్రను తిరిగి పునర్నిర్మించడానికి నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు భూక్య రమేష్, గుగులోత్ సక్రం, భంగి ,భాస్కర్, ప్రభాకర్, రాణి, స్వాతి, వెంకటేష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి...

### - జీఎం కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

రుద్రంపూర్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ను సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం. పరశురాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి ప్రధాన ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి . లలిత అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎంమాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. డాక్టర్ డి.లలిత మాట్లాడుతూ... ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు ", అని అన్నారు. తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరించారు. కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపరిండెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, వైద్య విద్యార్థులతో ఆరోగ్య అవగాహన నడకను నిర్వహించారు. 1950 నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, డబ్ల్యూహెచ్‌వో వ్యవస్థాపక దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆందోళన కలిగించే ఒక నిర్దిష్ట ఆరోగ్య అంశంపై దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ సంవత్సరం 2025 థీమ్ ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్తులు. నివారించదగిన ప్రసూతి, నవజాత శిశువు మరణాలను అంతం చేయడానికి ప్రయత్నాలను వేగవంతం చేయడం, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రతి స్త్రీ, శిశువు మనుగడ సాగించడానికి, అభివృద్ధి చెందడానికి సహాయం చేయడం, మూడవ మరియు మొదటి సంవత్సరం చదువుతున్న దాదాపు 200 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు అవగాహన పెంచడానికి నినాదాలు, ప్లకార్డులతో నడకలో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్, డాక్టర్ వనిత యెల్డి, ఎస్ఆర్ కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ హృదయ్ చందు, ఎచ్‌వోడీ కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ రత్నమణి, హెచ్‌వోడీ బయోకెమిస్ట్రీ, డాక్టర్ ప్రసన్న, హెచ్‌వోడీ అనాటమీ, సుధాకర్, ట్యూటర్, బయోకెమిస్ట్రీ, డాక్టర్ గోపాల్, డాక్టర్ స్మృతి, డాక్టర్ శ్రీవాస్తవ్, ఎంఎస్‌డబ్ల్యూ భద్రమ్మ, హెచ్ఈ ఆమని, లక్ష్మీభాయి, సహాయక సిబ్బంది సుమలత, శ్రవణ్, సాయి, రాంబాబులు పలుగొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు, ఉద్యోగులకు సింగరేణి మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత ఆరోగ్యం పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భముగా డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం యొక్క ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు ", అని అనగా తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ముఖ్యముగా ఉద్యోగం చేసే మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మరి ముఖ్యంగా ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి ఈ విషయాలపై అవగాహన ఉండాలని హాజరైన ఉద్యోగులకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత, డివై.సిఎంఓ. నాగరాజు, డివై.సిఎంఓ (గైనకాలజిస్ట్) మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి పాల్గొన్నారు.

# "సింగరేణి నీటిబిందువు - జల సింధువు" విశిష్ట కార్యక్రమం

**- సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు**

**- ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు**

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:





పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి 'సింగరేణి నీటిబింధువు జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్ ఏరియా జీఎంలతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు, సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

# నవమి వేడుకలు వైభవోపేతంగా జరగడం పట్ల కలెక్టర్ హర్షం

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందారని ఆయన తెలిపారు. ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుటలో భక్తులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించారని అన్నారు. మహోత్సవ వేడుకల సమాచారం ఎప్పటికపుడు భక్తులకు అందించిన పాత్రికేయులను కలెక్టర్ అభినందించారు.



# ఉర్రూతలూగిస్తున్న కొత్తగూడెం ప్రీమియర్ లీగ్...

**- బ్యాటింగ్, బౌలింగ్‌తో ఆకట్టుకుంటున్న క్రీడాకారులు**

**- 2వ తేదీ నుంచి కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్**

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అందరినీ ఉర్రూతలూగిస్తోంది. క్రీడాకారులు బ్యాటింగ్, బౌలింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ప్రతీ బంతికి రన్ తీస్తూ అందరి చూపును తమవైపు తిప్పుకుంటున్నారు. రుద్రం 11, అరోరా వారియర్స్, యంగ్‌స్టార్ 11, ఎస్ఎస్ టైగర్స్, బీఎస్ రావు టైటాన్స్, మిఠాయి పొట్లం, రాజ్ రైడర్స్, చేజింగ్ 11, సురక్ష డైమండ్స్, మాయాబజార్ మొత్తం పది జట్లు తలపడుతున్నాయి. హోరాహోరీగా జరుగుతున్న టోర్నమెంట్‌ను తిలకించేందుకు క్రీడాభిమానులు తరలి వస్తున్నారు. రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఈ నెల 2వ తేదీన ప్రారంభమైన భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, అరోరా స్కూలాఫ్ నర్సింగ్ కాలేజీ చైర్మన్ తాళ్లూరి హరిబాబులు క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈనెల 2వ తేదీ నుంచి దిగ్విజయంగా ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ నెల 11వ తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. ఫైనల్స్ రోజున ముఖ్య అతిథిగా జిల్లా అధికారులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆర్గనైజర్లు దేవర్ల రాజు, లింగేష్, రాజా రమేష్, సర్వేష్‌లు ఉన్నారు. అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ తరపున పాల్గొన్న ఆరోరా టీమ్‌కు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు.








# ఆరోగ్యంతో ఆనందకర జీవితం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



మారుతున్న కాలానికి అనుగుణంగ ఆరోగ్య సమస్యలపై అవగాహనతో మెలుగుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన మరియు ఆనందభరితమైన జీవితాన్ని సాగించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. సోమవారం స్థానిక బాబు క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్ లో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవ" సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యం.. అని ఆరోగ్యానికి మించిన సంపద లేదని అన్నారు. ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే ఖచ్చితంగా మన జీవనశైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత నీరు త్రాగడం ద్వారా శారీరక పనితీరు సక్రమంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగ దృఢంగా ఉంటారని అన్నారు. ఒత్తిడిని అధిగమించాలంటే దైనందిన జీవితంలో యోగా తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం బాబు క్యాంపు లో ఉన్న భవిత సెంటర్ ను సందర్శించారు అక్కడ పిల్లలకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, డిప్యూటీ దీనిలీవీ ఫయాజుద్దీన్, పాఠశాల హెడ్మాస్టర్ నీరజ, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్ రావు, సునందిని తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు ఆదేశంతో సింగరేణి పాఠశాలలో ఉచిత టీఎస్ పాలీసెట్ బోధన తరగతులు నిర్వహించనున్నారు. పదవ తరగతి తర్వాత పాలిటెక్నిక్‌లో వివిధ విభాగాల్లో 3 సంవత్సరాల డిప్లమా కోర్సులు చేయడం ఒక మంచి అవకాశం పాలిటెక్నిక్ డిప్లమా ఇంజనీరింగ్ ఫార్మాస్యూటికల్, అగ్రికల్చరల్ విభాగాల్లో చేయవచ్చని, పాలిటెక్నిక్ తర్వాత లాటరల్ ఎంట్రీ పద్ధతి ద్వారా ఉన్నత విద్యను అభ్యసించవచ్చని, ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగం పొందవచ్చని, లేదా సొంతగా పరిశ్రమ, వాణిజ్యం సంస్థను ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ మరి కొంతమందికి ఉపాధి కల్పించవచ్చని, పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు టీఎస్ పాలీసెట్ ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. సీఎండీ, డైరెక్టర్ల ఆదేశానుసారం సింగరేణి పాఠశాలల్లో ఏప్రిల్ 10 నుంచి మే 10వ తేదీ వరకు ఉచిత బోధన తరగతులు ఉంటాయని, సింగరేణి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చదువుతున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ ఉచిత బోధన సదుపాయాన్ని పొందవచ్చని, సంఖ్యను బట్టి స్థానిక బడుగు బలహీన వర్గాలు, నిరుపేద పదవ తరగతి విద్యార్థులకు కూడా ఈ బోధన తరగతుల్లో ప్రవేశం ఇవ్వబడుతుందని, మరింత సమాచారం కోసం సింగరేణి పాఠశాల హెచ్ఎంను సంప్రదించాలని తెలిపారు. సింగరేని ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్‌ను వృద్ధి చేయాలని నిర్ణయించారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓబీ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో లేదా ఓపెన్ కాస్ట్ నుంచి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పై విదంగా ఏర్పాటు చేసిన జల వనరుల కేంద్రాలోనికి నీరు చేరడానికి నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి ఒన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగా చేపట్టాలని నిర్ణయించారు. సింగరేని గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిల్వ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, హైదరాబాద్ నుంచి ఈడీ ఎస్డీఎం సుభాని, ఫారెస్టు అడ్వైజర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలి

**- టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు తమ్మారపు వేంకటేశ్వర్లు**

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**




బోనకల్, ప్రభాతవార్త :

జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మాజీ జాతీయ సమితి సభ్యులు తమ్మారపు వేంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ప్రజావాణి ప్రత్యేక అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ , టీయూడబ్ల్యూజే ఐజేయు నేతలు కోరారు. సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకతో పాటు తెలంగాణ ఉద్యమకారులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రజావాణి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మండల నాయకులు ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, చిరునోముల కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి తో సిపిఐకి విడదీయరాని బంధం ఉంది

**- శాఖ మహాసభలో.. జమ్ముల..**




బోనకల్, ప్రభాతవార్త :

నాటి తెలంగాణ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి వరకు సిపిఐ పార్టీ కి బ్రాహ్మణపల్లి గ్రామానికి విడదీయరాని బంధం ఉందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మడుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యకర్తల ఫ్యాక్టరీగా బ్రాహ్మణపల్లి గ్రామం వర్ధిల్లిందని ఆయన గుర్తు చేశారు. 1945 మార్చి 26 27 28 తేదీలలో ఖమ్మంలో జరిగిన ఆంధ్ర మహాసభకు బ్రాహ్మణపల్లి గ్రామం నుండి 29 ఎడ్ల బండ్లలో దాదాపు 300 మంది తరలి వెళ్లినట్లు చరిత్ర చెబుతుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులు పుచ్చలపల్లి సుందరయ్య రాసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నా అనుభవాలు అను పుస్తకంలో, గంగినేని వెంకటేశ్వర్లు రాసిన ఎర్రజెండాలు అను పుస్తకంలో బ్రాహ్మణపల్లి చరిత్ర గురించి చెప్పారన్నారు. ఆ పోరాట సమయంలో గాదె మాధవరెడ్డి నీ హత్య చేసిన ఉదాంతాన్ని ఇప్పటికీ ఇక్కడ ప్రజలు మర్చిపోలేదన్నారు. ఈ గ్రామంలో ప్రతి కుటుంబంలో సాయుధ పోరాట స్మృతులు ఉన్నాయన్నారు. 1969 దివిసీమ తుఫాను తర్వాత ఈ గ్రామాన్ని రీ మోడలింగ్ చేయడంలో అప్పటి సర్పంచ్ అయినా కొంగర అప్పయ్య సఫలీకృతుడయ్యారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ప్రస్తుతం ఉన్న యువత అప్పటి నాయకుల పోరాటపటమును, ఆశయాలను, ఆదర్శలను తెలుసుకొని పోరాట పటిమను అలవర్చుకోవాల్సి న అవసరం ఉందన్నారు. అనంతరం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా రెండవసారి గుడిదే కృష్ణతోపాటు సహాయ కార్యదర్శిగా చావా గోపాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి ఎంగల ఆనందరావు, సీనియర్ నాయకులు వంగాల నరసింహా, రైతు నాయకులు ఏలూరి రమేష్ , మడుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛందంగా ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ

మధిర ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



పుట్టిన ఊరుకు ఇతోధికంగా తమ వంతు సేవ చేయాలన్న సంకల్పంతో గ్రామంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆసుపత్రి నిర్మించేందుకు పూనుకుని కుటుంబ సభ్యులు భూమి పూజ చేశారు. మహాదేవపురం గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రిన్సిపాల్ పుతుంబాక సుభాష్ పార్వత వర్ధిని దంపతులు తమ సొంత స్థలంలో పల్లెదవాఖానా నిర్మాణం కోసం గ్రామ పెద్దలు, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ, తమ తల్లిదండ్రుల రామసీతమ్మ పురుషోత్తం ల జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలను అందించే దిశగా తమ సొంత ఖర్చులతో తమ భూమిలోనే ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రభుత్వం ద్వారా ఫలితం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్, డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రసిడెంట్ డా.చావా భాస్కర్ రావు, డా.వాసిరెడ్డి శివలింగ ప్రసాద్ (ఫార్మా డైరెక్టర్ నాక్ హైదరాబాద్ )సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కర్నాటి రామారావు, పుతుంభక హనుమంతరావు, ఇతర గ్రామ పెద్దలు, పీహెచ్ సి వైద్యుడు పృథ్వి రాజ్, ఆరోగ్య సిబ్బంది కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో బస్ షెల్టర్లను ఏర్పాటు చేయండి

**- అధికారులకు వినతి పత్రాలు**

మధిర ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



వివిధ ప్రాంతాల నుంచి పట్టణ కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలని సోమవారం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, కోమటిడి శ్రీనివాసరావులు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కలిసి వినతి పత్రాలను అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి పట్టణ కేంద్రానికి వచ్చి ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తున్న ప్రజలు ఎండ వానలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ప్రయాణాలకు అడ్డాలుగా ఉన్న పట్టణంలోని వైయస్సార్ జంక్షన్, కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, అంబేద్కర్ సెంటర్ ల వద్ద బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అలాగే పెరుగుతున్న జనాభాతో పాటు వాహనాల రాకపోకల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించాల్సి న అవసరం ఉన్నదని అన్నారు. అలాగే తెలంగాణ తిరుపతిగా బాసిల్లుతున్న జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అనుసంధానం చేస్తూ మధిర కేంద్రంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ సర్వీసులను నడపాల్సి న అవసరం ఉన్నదని అన్నారు. ఈ అంశాలపై మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ఇదే విషయాలను అధికారులకు విన్నవించి చర్యలు తీసుకోవాలని కోరామని వారు తెలిపారు. బస్ షెల్టర్ల ఏర్పాటు, ట్రాఫిక్ సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించారని కాశీ విశ్వేశ్వరరావు కోమటిడి శ్రీనివాసరావులు తెలిపారు.

# ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బియ్యం పంపిణీ చేసిన జడ్జి భానుమతి

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



ట్రాన్స్ జెండర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి భానుమతి ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సెక్యూర్ఎన్జీవో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలను పరిశీలించిన ఏఎంఓ

బోనకల్ ప్రభాతవార్త:





బోనకల్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఎ యం ఓ రవికుమార్, మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య , సోమవారం గురుకుల పాఠశాలను సందర్శించారు, పాఠశాల లో ఉన్న తరగతులను,మధ్యాహ్న భోజనన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలతో కలసి మధ్యాహ్న భోజనం చేసి మధ్యాహ భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ పున్నం చందర్ వంటసామాగ్రిని పరిశీలించారు విద్యార్థుల హాజరు ను పరిశీలించారు అదే విధంగా పాఠశాల ఆవరణ పరిశుభ్రత, వంటగది ఆవరణ పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్త





రాజైన రామయ్య



రాములవారిని దర్శనం చేసుకుంటున్న గవర్నర్






కళ్యాణాన్ని వీక్షిస్తున్న ప్రముఖులు (గవర్నర్, మంత్రి,ఎంపీ, కలెక్టర్)



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎండోమెంట్ అధికారులు

ఆంజనేయస్వామికి సీతమ్మవారు సమర్పించిన ముత్యాలహారం →





పట్టాభిషేకానికి బయలుదేరిన రామయ్య



# రారాజైన రామయ్య

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీసీతారామచంద్ర మహాప్రభువులవారికి పట్టాభిషేకం అంగరంగవైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో కళ్యాణం జరుపుకున్న వేదికపైనే సోమవారం రామచంద్రమూర్తి పుష్యమి పర్వదినాన పట్టాభిషిక్తుడైయ్యాడు. తెల్లవారుజామునే శ్రీస్వామి వారి ఆలయంలో అర్చకస్వాములు ఆరాధన నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు - హవనములు, 8.30 నిమిషాలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వస్వామి సర్వదర్శనాన్ని అందించారు.క్రతువులో భాగంగా పవిత్ర నది జలాలతో స్వామి వారి పాదుకలకు భద్రుని కోవెలలో ప్రత్యేక స్నపనం నిర్వహించారు.

భద్రాచలం ప్రభాతవార్త :



రాములోరి ఖడ్గం



కిరీటం



← పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎండోమెంట్ అధికారులు





క్రతువుకు గోదావరి జలాలను తీసుకుని వస్తున్న దృశ్యం



రాములోరి చామరం,చత్రం





రాములోరి చామరం,చత్రం



క్రతువుకు గోదావరి జలాలను తీసుకుని వస్తున్న దృశ్యం



రాములోరి శ్రీరామమాడ



క్రతువుకు గోదావరి జలాలను తీసుకుని వస్తున్న దృశ్యం



సీతమ్మవారి చింతాకుపతకం









రాములోరి రాజదండం



# విద్యార్థినులతో వెట్టి చాకిరి...

- చపాతీలు చేయలేదని చితకబాదిన ఉపాధ్యాయురాలు
- ఆందోళన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు
- మెమో జారీ చేసిన ప్రిన్సిపాల్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 7 – ప్రభాతవార్త:**



తమ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని, తమ దీన స్థితి, నిరుపేద కుటుంబంలో విద్యార్థినులకు సరైన పోషకాహారం, మంచి విద్య అందించలేమని తల్లిదండ్రులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహాలకు తమ పిల్లలను పంపిస్తే అక్కడ ఉన్న సిబ్బంది, టీచర్లు విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. వారి మాట వినకపోతే చితకబాది మరి పనులు చేయించుకుంటున్నారు. చిన్నపిల్లలని కూడా చూడకుండా బానిసల్లా చూస్తున్నారు... అని చెప్పడానికి ఈ సంఘటనే నిదర్శనంగా నిలుస్తోందని పలువురు చెప్తున్నారు. ఇది ఎక్కడో మారుమూల మండలాల్లో ఉన్న వసతి గృహాల్లో అనుకుంటే అధికారుల పర్యవేక్షణ ఉండదని అనుకోవచ్చు కానీ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలోని రామవరంలో ఉన్న గిరిజన బాలికల గురుకుల వసతి గృహంలో సాక్షాత్తు శ్రీరామనవమి సందర్భంగా జరిగిన సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

రామవరంలోని గిరిజన బాలికల గురుకులంలో 600 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు 8వ తరగతి విద్యార్థినులకు అల్పాహారం కోసం చపాతీలు చేసేందుకు గురుకులంలోని ఓ ఉపాధ్యాయురాలు నిద్రలేపింది. కొందరు విద్యార్థినులు లేచి చపాతీలు చేస్తుండగా, 21 మంది విద్యార్థినులు నీరసంగా ఉందని చెప్పి నిద్ర లేవలేదు. దీనిని మనసులో పెట్టుకొని ఉపాధ్యాయురాలు 21 మంది విద్యార్థినులను ఉదయం 11 గంటల సమయంలో గదిలో కర్రతో చితకబాదింది. దుర్భాషలాడుతూ విద్యార్థినుల చేతులు తిప్పి కీళ్లపై, మోచేతులపై విచక్షణా రహితంగా కమిలిపోయేలా కొట్టింది. ఆ నొప్పి భరించలేక విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు తమపై




దాడి జరిగిందని సమాచారం అందించారు. హుటాహుటిన సోమవారం ఉదయం తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. అక్కడున్న ప్రిన్సిపాల్, సిబ్బంది తల్లిదండ్రులను బ్రతిమిలాడి ఇంకోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకుంటామని సర్ది చెప్పారు. సుమారు రెండు గంటల పాటు గురుకులంలో విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు.

### - విద్యార్థినులతో వెట్టి చాకిరి...

గిరిజన గురుకులంలో విధులు నిర్వహించే వంట సిబ్బంది ఏమైపోయినట్లు... వారు జీతాలు తీసుకొని తీరిగ్గా కూర్చొని పిల్లలతో పనులు చేయిస్తున్నారా..? కేవలం చపాతీలే చేయిస్తున్నారా... ఇంకా వేరే ఏదైనా పనులు చేయిస్తున్నారా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవాలని తల్లిదండ్రులు పిల్లలను హాస్టల్‌కు పంపిస్తే వేలకు వేలు జీతాలు తీసుకునే వంట సిబ్బంది, అక్కడ ఉన్న సిబ్బంది ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. ఏంటి ఈ దారుణం.. మరి ఇంత రాక్షసంగా ప్రవర్తిస్తారా... మా పిల్లలతో పనులు చేయించుకోవడానికి మీరెవరు అంటూ తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. సిబ్బంది కొరత ఉంటే అధికారులకు చెప్పండి వారు... సిబ్బందిని ఏర్పాటు చేస్తారు కదా... మా పిల్లలు తినాలంటే.. వారి ఆకలి తీర్చుకోవాలంటే వారే వండుకోవాలనే నిబంధనను ఎవరు పెట్టారు... మా పిల్లలు వంట చేస్తుంటే మీరుండి ఏం ప్రయోజనం అంటూ సిబ్బందిని నిలదీశారు. ఇంకెంతగా తమ పిల్లలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారో అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించి సదరు టీచర్‌పై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తల్లిదండ్రులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### - మెమో జారీ చేశాం : ప్రిన్సిపాల్ నాగేంద్రమ్మ

గిరిజన బాలికల గురుకులంలో ఆదివారం జరిగిన సంఘటనపై విచారణ చేస్తున్నాం. సదరు ఉపాధ్యాయురాలు విద్యార్థినులను కొట్టిన విషయం వాస్తవమే. అయితే ఈ విషయంపై వివరణ ఇవ్వాలని సదరు టీచర్‌కు మెమో జారీ చేశాం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం.




# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్07 ః**




మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు ఉపకేంద్రం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరంగిని, రాంప్రసాద్, ప్రభావతి, ఝాన్సీ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రతిపాదన..

- త్వరలోనే ఫలించనున్న ఐజేయు నాయకుల ప్రయత్నం..
- ప్రత్యేక కమిటీతో స్థల సేకరణ కార్యక్రమం...

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



సత్తుపల్లిలో జర్నలిస్టులు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాల సమస్య త్వరలోనే పరిష్కారమయ్యే అవకాశం కనిపిస్తుంది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఆదివారం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకులు కొందరు శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులతో చర్చించారు.. ఇండ్ల స్థలాల విషయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ వాళ్లకు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అంగీకరించిన ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి స్థల సేకరణ వివరాలు సేకరించనున్నట్లుగా తెలిపారు.. ఈ విషయంపై గతంలో ఒకసారి సీఎంతో మాట్లాడానని, కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.. త్వరలోనే పరిష్కారం దిశగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.. అయితే సంఘాలకు అతీతంగా సీనియర్ జర్నలిస్టులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నియమ, నిబంధనలు తయారు చేస్తామన్నారు. ఇటీవల సీఎంను కలిసినప్పుడు అక్కడే ఉన్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కూడా ఈ విషయాన్ని గుర్తు చేసినట్లుగా తెలిపారు. సత్తుపల్లి మండల కేంద్రంగా పనిచేసే జర్నలిస్టులు ఎక్కువమంది ఉండటంతో ఒకే చోట అందరికీ సాధ్యపడదని, మూడు, నాలుగు ప్రదేశాలను గుర్తించి అందరికీ స్థలం వచ్చేలా చూడాలని ఐజేయు నాయకులు ఎమ్మెల్యే దంపతులను కోరారు. రాజీవ్ వికాస్ పథకం కింద జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా పథకం అందేలాగా సహకరిస్తామని ఎమ్మెల్యే దంపతుల హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దంపతులను కలిసిన వారిలో టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు ఎస్కే ఖాదర్ బాబా, జిల్లా కమిటీ సభ్యులు బివి రామారావు, డివిజన్ కమిటీ ప్రింట్ మీడియా అధ్యక్షులు సతీష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి చక్రపు త్రిమూర్తులు, డివిజన్ కమిటీ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా నాయకులు గురవయ్య, డివిజన్ కమిటీ కోశాధికారి మునీర్ తదితరులు ఉన్నారు..

# ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 7:**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దుగినేపల్లి, జానంపేట, వెంకట్రావుపేట, రావిగూడెం, చింతలబయ్యారం, గోపాలరావుపేట, తొగ్గూడెం గ్రామలలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శివప్రసాద్ మాట్లాడుతూ బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది అన్నారు. పార్టీ ఆవిర్భావంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ దేశంలో మూడవ సారి సైతం దేశ ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి వచ్చి,అన్ని రాష్ట్రలలో విజయ కేతనం ఎగరవేస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి అవతరించిందన్నారు. దేశ అభివృద్ధి,రక్షణలో ముందు ఉండే బిజెపి పార్టీలో పనిచేస్తున్నందుకు గర్వపడుతూ భవిష్యత్ లో పార్టీని దేశంలో విస్తరించి మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొనగంటి రామకృష్ణ, మండల నాయకులు పొనగంటి సతీష్, గంప చంద్రకుమారి, యాగమాటి గంగాధర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల సమ్మెబాట

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్07 ః**




మణుగూరు మున్సిపాలిటీ కార్మికులు 32నెలల ఏరియర్స్ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సమ్మెబాట పట్టారు. ఇందులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి, సత్రపల్లి సాంబశివరావు, గొడిశాల రాములు, పల్లపు నాగేశ్వరరావు, దుర్గయ్య, నర్సింహారావు, రమాదేవి, పుల్లయ్య, ఎల్లమ్మ, లక్ష్మీనారాయణ, వేణు, హరీష్, చంద్రయ్య, సాయమ్మ, నర్సమ్మ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# మస్టర్ల రూపంలో టెండర్ ఇవ్వాలి

- సింగరేణి సీఅండ్ఎండీకి సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్07 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎస్ఎంఎస్ ప్లాంట్ టెండర్ మస్టర్ల రూపంలో ఇవ్వాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు సోమవారం సింగరేణి సీఅండ్ఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా ఓసీ గనుల బ్లాస్టింగ్‌లో కీలకపాత్ర పోషిస్తున్న ఎస్ఎంఎస్ ప్లాంటు టెండర్ల ప్రక్రియలో మాస్టర్‌లింక్ పద్ధతి అవలంభించడం ద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చేకూరుతుందని పలు సూచనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.

## గర్భిణీలకు బలమైన పౌష్టికాహారాన్ని అందించండి

### - ఐసిడిఎస్ పిఓ కనకదుర్గ

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



గర్భిణీలకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్నటువంటి బలమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎన్ కనకదుర్గ టీచర్లకు సూచించారు. సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారు పేట అంగనవాడి ఐదవ సెంటర్లో సోమవారం గర్భిణీ మహిళ మంతిని స్రవంతికి ప్రాజెక్టు అధికారిని కనకదుర్గ సూపర్వైజర్ మహాలక్ష్మి ల ఆధ్వర్యంలో శ్రీమంతం వేడుకలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమములో వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వంబలమైన బాలామృతం కోడిగుడ్లు మధ్యాహ్నం భోజనం తదితర పౌష్టికాహారాలు సరఫరా చేస్తుందని కేంద్రాలకు వచ్చే బాలింతలకు చిన్నారులకు ఈ బలమైన ఆహార పదార్థాలను అందించాలని కనకదుర్గ మహాలక్ష్మి లు సూచించారు. అనంతరం ఒకటవ కేంద్రం అంగన్వాడీ టీచర్ ఆవమ్మ పదవి విరమణ చేయగా ఆమెను సిడిపిఓ కనకదుర్గ మహాలక్ష్మిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిని రమాదేవి భారతి రాధా తదితరులు హాజరయ్యారు.

## రోటరీ నగర్ మార్కెట్‌ను ఫిష్ మార్కెట్‌గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి



### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### - రోటరీ నగర్ మార్కెట్‌ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**



రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యా సాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున, దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, డయాస్ ఏర్పాటు, వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జడ్జి చంద్రిక రెడ్డి

**ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో కక్షిదారుల దాహార్తి తీర్చడం కోసం సోమవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి కోర్టుకు వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు, పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్ముందు ఎండ తీవ్రత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉన్నందున కక్షి దారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సంయుక్త కార్యదర్శి సిహెచ్ నవీన్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, దంతాల ఆనంద్, కొండ నారాయణ, కలవల సుధాకర్, టి. మహేశ్వరరావు, పి. జయ ప్రకాష్, బి.రవికుమార్, పి.ధనంజయరావు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం హానికరం..

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**




మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి హానికరమని పారా లీగల్ వాలంటీర్ సతీష్ ఖండేల్వాల్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ సేవల శిబిరాన్ని నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మిత్ర, ఎన్సిడి వంటి పథకాలను పేదలు పొందవచ్చు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో అన్యాయం జరిగితే లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు. అనంతరం చట్టాలు, పథకాలపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఆసుపత్రి సేవల పై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్, వెంకట్, శ్రీను తదితరులు ఉన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**గుండాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ ఒక చారిత్రాత్మక విప్లవం అని అన్నారు.అలాగే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. మన రాష్ట్రం లో అర్హులైన ప్రతి పేద వాడికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి రేషన్ కార్డులు ద్వారా దాదాపు 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయటానికి 13 వేల 500 కోట్లు ఖర్చు అవుతుందని, ఈ పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కె ఖదీర్, ఊకే బుచ్చయ్య, చాట్ల పద్మ, ధార అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 24 రామాలయంలో అన్నదానం

**ఇల్లందు, అర్బన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**



ఇల్లందు పట్టణంలోని 24 రామాలయంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య దంపతులు, డివైజియం పర్సనల్ మోహన్ రావు దంపతులు, సెక్యూరిటీ ఇంచార్జ్ అంజిరెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాసరి రాజారామ్, గిర్నాల ఐలోని, మాజీ కౌన్సిలర్లు కుమ్మరి రవీందర్, అంకపాక నవీన్, కలవల రాజారామ్, రామకృష్ణ, లలిత్ పాసి, కీర్తి రవి, మాటేటి మధు,కుమార్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెనాల్టీలో మార్పులు చేసిన యాజమాన్యం

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజర శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకు వచ్చిందని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ అన్నారు. సోమవారం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో స్థానిక 24ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ నందు ఫిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజర శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానం వల్ల అనేక సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎఐటియుసి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పాత పద్ధతులే కొనసాగుతున్నాయని వాటిల్లో మారుతున్న పరిస్థితులకనుగుణంగా కొన్ని మార్పులు తీసుకురావాలని కోరారు. అనేక దపాలుగా సింగరేణి చైర్మన్, ఉన్నతాధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు పెనాల్టీ విధానంలో తీసుకు వచ్చిన మార్పుల వల్ల కాంట్రాక్టర్లకు తద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపయోగం ఉంటుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల్లో 25 శాతం వరకు గైరాజరైనప్పటికీ పెనాల్టీ ఉండదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల పైన ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు దాట్ల సుమన్, రవిశంకర్, సర్వయ్య, మోహన్, శరత్, విజయ, శేషమ్మ, ఎరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాపై నీలినీడలు..!!

- నెలలు గడుస్తున్నా కరువైన స్పష్టత
- చేతులెత్తేస్తున్న అధికార యంత్రాంగం
- పెట్టుబడి సాయంపై ఆశలు

**వదులుకుంటున్న రైతులు**

**దమ్మపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
వ్యవసాయ సీజన్‌లు మారుతున్నా రైతన్నలకు అందించే పెట్టుబడి సాయం అనేక మంది రైతులకు నేటికి అందక పోవడంతో రైతుభరోసాపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంక్రింద ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రైతుభరోసా పథకం అయోమయం, గందరగోళంగా మారింది. ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం కోసం ప్రతీ ఎకరాకు రూ.6వేలు అందజేస్తామని చెప్పింది. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా ప్రభుత్వం పెట్టుబడి సాయంపై విధి విధానాల రూపకల్పన కోసం అనేక చర్చలు, గ్రామ సభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ తదితర కార్యక్రమాలు జరిపి చివరికి జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా మార్గదర్శకాలను విడుదల చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసింది. రైతు భరోసా డబ్బులు అనేవి రైతుకు ఉన్న ఎకరాల ఆధారంగా, పండించే భూములకు మాత్రమే మొదటి విడతలో ఒక ఎకరం, ఎకరంన్నర, రెండు ఎకరాలు, మూడు ఎకరాల వరకూ ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి.



**పెట్టుబడి సాయం వాయిదాల పర్వం:**
రైతుభరోసా పంపిణీలో వాయిదాల పర్వం కొనసాగుతుండటం, కొందరికి రెండు ఎకరాలు ఉన్నప్పటికి ఒక ఎకరానికి మాత్రమే డబ్బులు జమ కావడం మరో ఎకరానికి జమ కాకపోవడంపై రైతులు తీవ్ర అసహనంలో ఉన్నారు. మూడు ఎకరాల తరువాత నాలుగు ఎకరాల వారికి రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ కావల్సి ఉంది కాని చాలా మంది అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో పెట్టుబడి సాయం నగదు నేటికి జమకాలేదు. జనవరి 26న ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించినప్పటికి చాలా మంది రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ కాక పోవడంతో మండల అధికారుల చుట్టూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, మీ సేవల చుట్టూ తిరుగుతూ అలసిపోతున్నారు. ప్రథమంలో డబ్బులు జమ కాకపోతే కంగారుపడవద్దు అని అలాంటి వారి వివరాలు వ్యవసాయ అధికారులు సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరిచి అర్హత కలిగిన వారికి రైతుభరోసా అందేటట్లు చూస్తామని చెప్పారు. కాని నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ చాలా మంది రైతులకు పూర్తి స్థాయిలో డబ్బులు జమ కాలేదు. దీంతో రైతుభరోసా పథకం విధి విధానాలు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో రైతులు కూడా రైతుభరోసాపై ఆశలు వదులుకుంటున్నారు. కాని చిన్న, సన్నకారు రైతులు రైతుభరోసా వస్తుందనే ఆశతో పంట పెట్టుబడికి అధిక వడ్డీలకు తెచ్చిమరీ సాగు చేస్తున్నారు. దీంతో రైతుభరోసా కాస్త కోతల భరోసాగా మారిందని రైతులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**రైతులకు తప్పని తిప్పలు:**
సమయానికి పెట్టుబడివ సాయం అందక పోవడంతో రైతులకు అప్పుల తిప్పలు తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దమ్మపేట మండలంలో వందలాది మంది రైతులకు రైతుభరోసాపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. పెట్టుబడి సాయం జమ కాని రైతులకు అసలు రైతు భరోసా వస్తుందా, వస్తే ఎప్పుడు వస్తుంది. రాకపోతే ఎందుకు రాలేదు ఇలా అనేక ప్రశ్నలు రైతులకు తలెత్తుతున్నప్పటికి వాటిపై అధికార యంత్రాంగం స్పష్టత ఇవ్వడం లేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా వస్తాయి, ఈ దఫా వస్తాయి అంటున్నారే తప్ప ఖాతాల్లో జమ కావడం లేదని దీంతో అప్పులు తెచ్చిన చోట వడ్డీలు పెరిగి తలకు మించిన భారంగా తయారవుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం దశల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి రైతుభరోసా అందుతుందని చెబుతున్నా అవి ఆచరణలో, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుభరోసా అందని రైతులను గుర్తించి వారికి సకాలంలో పెట్టుబడి సాయం అందేలా చూడాలని, రైతుల కన్నీళ్ళు తుడవాలని

# విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులోనూ ముందుండాలి

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులోనూ ముందుండాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నారంవారిగూడెం ఎంపిపిఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవ దినోత్సవంలో ఎమ్మెల్యే జారె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అదే విధంగా పాఠశాలలో విద్యా పరంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, నూటికి నూరుశాతం హాజరు కలిగిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యార్థులు ఆట పాటలతో పాటు చదువులో ముందుండాలని అన్నారు. ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని, పాఠశాలలో క్రమశిక్షణతో



విద్యను అలవర్చుకొని ఉన్నత స్థానాలు అధిరోహించేలా బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎంఇఓ ప్రసాదరావు, కాంప్లెక్స్ హెచ్ఎంలు షాహీనాబేగం, వీరేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడొద్దని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రం దమ్మపేటలో జరుగుతున్న సెంటర్‌లైటింగ్ డివైడర్ పనులను ఎమ్మెల్యే జారె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా డివైడర్ పనులు నిర్వహించాలని అన్నారు. అదే విధంగా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో రెండు నెలల్లో పూర్తిచేయాలని సంబంధిత గుత్తేదారులకు ఎమ్మెల్యే జారె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## శిలాఫలకం ధ్వంసంపై బిఆర్ఎస్ నాయకులు ఖండన

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**



ములకలపల్లి మండలం తాళ్ళపాయి మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 2023 అక్టోబర్‌లో నాటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆవిష్కరించిన శిలాఫలకాన్ని దుండగులు ధ్వంసం చేయడాన్ని అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అధికారం ఎవరికి శాశ్వతం కాదని... శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు గాని ఆనాటి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. మరలా ఇలాంటివి పునరావృతం అయితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, శ్రీరామమూర్తి, రమేష్, అమీర్, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షానికి నేలరాలిన మామిడి

**- ఒరిగిన విద్యుత్ స్తంభాలు**

**దమ్మపేట రూరల్ ,ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



అర్థగంట సేపు వచ్చిన అకాలవర్షానికి మామిడి పంట నేలరాలింది. విద్యుత్ స్తంభాలు నేలకొరగాయి. సోమవారం సాయంత్రం పడిన ఈదురు గాలులతో కూడిన వర్షం మండలంలోని పరిసర ప్రాంతాలలో ప్రభావం చూపింది. జగ్గారం పంచాయతీ లోని పలు రైతుల మామిడి తోటల్లో చేతికి వచ్చిన పంట రాలిపోయింది. రహదారుల వెంబడి విద్యుత్ స్తంభాలు నేలకొరగాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. స్థానిక రైతులు కొందరు రోడ్డుకు అడ్డంగా పడిన స్తంభాలను తొలగించే పనిలో ఉన్నారు. ఉద్యానశాఖాధికారులు వచ్చి పరిశీలించి ,పంట నష్టం అంచనాలను రికార్డులలో నమోదు చేసుకొని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు. మండలంలో పలు చోట్ల ఇదే పరిస్థితి ఉన్నట్లు మండల రైతులు తెలిపారు.



# వెనుకబడిన వడ్డెరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

## - ఎస్టీ జాబితాలో చేర్చాలి పండితాపురం వడ్డెర సంఘం విజ్ఞప్తి



**కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**


రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన వడ్డెర కులస్తులను కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని , ఎస్టీ జాబితాలో చేర్చాలని పండితాపురం వడ్డెర సంఘం విజ్ఞప్తి చేసింది.సోమవారం కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో జరిగిన వడ్డెర సంఘం శాఖ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమా వేశంలో ఆ సంఘం నాయకు లు పాల్గొని మాట్లాడుతూ అ నాది నుండి వడ్డెర కులస్తులు అన్ని రంగాల్లో వెనకబడ్డారని విద్య, వైద్యం లాంటి పథకా లకు దూరంగా ఉంటున్నారని సంచార జీవితం గడుపుతు న్నారని రెక్క ఆడితేనే డొక్కా నింపుకొనే దుర్భర జీవితంలో వడ్డెర్లు మగ్గిపోతున్నారని ఆ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ వడ్డెరలు పనుల కోసం దూర ప్రాంతా లకు వలసలు పోతున్నారని ప్రాజెక్టులు, బావులు, ఇతర మట్టి పనులు చేయడానికి యంత్రాలు వచ్చాయని చేతినిండా పని దొరక్కుండా పోతుందని పూట గడిచే పరిస్థితి లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వడ్డెరలను పాలక ప్రభుత్వాలు గుర్తించి తమను ఎస్టీ జాబితా లో చేర్చాలని, విద్య ఉద్యోగా ల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.అనంతరం జనరల్ బాడీ సమావేశం నూతన కమి టీని ఎన్నుకుంది.పండితాపు రం గ్రామ శాఖ గౌరవ అధ్యక్షు లుగా తమ్మిశెట్టి రాములు, అ ధ్యక్షులుగా డేరంగుల తిరపయ్య, ఉపాధ్యక్షులుగా తురక బిక్షం, ప్రధాన కార్యద ర్శిగా బత్తుల ఉపేందర్ , సహాయ కార్యదర్శులుగా చల్లా మల్లయ్య ,మంజుల వెంకన్న, కోశాధికారిగా రాయల నాగ శంకర్, ప్రచార కార్యదర్శిగా చల్లా వీరబాబు, యువజన కార్యదర్శిగా వల్లెపు ఉమా రాజు లను ఎన్నుకున్నారు.

# గురవమ్మ జాతర ఉత్సవాలు విస్తృత ఏర్పాట్లు

## - జాతరకు ముస్తాబవుతున్న గురువమ్మ తల్లి దేవాలయం



**కారేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



సింగరేణి మండలంలో అతిపెద్ద జాతరగా భావిస్తున్న గురమ్మ జాతర ఉత్స వాలకు గురువమ్మ దేవాలయం ముస్తాబవుతుంది ఈ జాతర ఉత్స వాలకు కారేపల్లి కామేపల్లి ఇల్లందు టేకులపల్లి బయ్యారం గార్ల మండలాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారు గురువమ్మ తల్లి ఉత్స వాలకు ఏర్పాట్లు పూర్తయి, దేవాలయం రంగులతో సిద్ధంగా ఉంది.ప్రతి ఏటా జరిగే ఈ గురువమ్మ తల్లి ఉత్స వాలకు భక్తులు అధిక సంఖ్యలో నలుమూలల నుండి రావడం ఆ తల్లి యొక్క కరుణాకటాక్షాలకు నిదర్శనాలు.మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ గురువమ్మ తల్లి జాతర మహోత్స వములు ఈనెల 12వ తేదీ శనివారం ప్రారంభమై బుధవారం వరకు పెరుగుతాయని నిర్వహణ కమిటీ పేర్కొన్నారు గురవమ్మ తల్లి జాతర ఉత్స వాల్లో మొదటి రోజైన శనివారం అమ్మవారికి పసుపు కుంకుమలతో నిత్య పూజలు ప్రారంభమవుతాయి. ఆదివారం జల బిందెలు సోమవారం,అమ్మవారి ఊరేగింపు కళ్యాణం, మంగళవారం పూల కప్పర,గ్రామ ప్రభలు బుధవారం,అమ్మవారికి బోనాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.వారం రోజులపాటు జరిగే ఈ జాతర మహోత్స వంలో భక్తులందరూ విశేషంగా పాల్గొని శ్రీ గురువమ్మ తల్లి అనుగ్రహానికి పాత్రులై,ఆశీస్సు లు అందుకొని,కృతార్థులు కావలసిందని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు: జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

## - వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్



**వైరా,ఏప్రిల్07,ప్రభాతవార్త:**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. వైరా పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ, గ్రౌండ్, లైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్‌లను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త, శిధిలాల వ్యర్థాలు ఏమిటని ప్రధానోపాధ్యాయుని ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని, పాఠశాల ప్రక్కన ఉన్న గ్రౌండ్‌లోని పిచ్చి మొక్కలను తొలగించి స్థలం చదువును చేసి వాడుకలోకి తీసుకొని రావాలని సూచించారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిసూనత విద్యార్థులను ఇంగ్లీష్ పాఠం చదవమని అడిగి ఇంగ్లీష్ పదాల ఉచ్చరణలో గ్రామర్ మెళకువలను నేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని పెద్ద పెద్ద ప్రయోగాలతో ముందుకు పోతుందని తెలిపారు. చెడు వద్దు చదువే ముద్దు అని విద్యార్థులకు ఉద్బోదించారు. వేసవి కాలంలో ఖమ్మంలో కోడింగ్ సిస్టం ఏర్పాటు చేసి 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మర్ క్యాంపులో ఈ కోడింగ్ సిస్టంలో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల మెనూ పట్ల అదనపు కలెక్టర్ శ్రీజ ఆగ్రహం

## - చికెన్ గుడ్లు ఎందుకు పెట్టలేదని ఆగ్రహం



**వైరా,ఏప్రిల్07,ప్రభాతవార్త:**

వైరాలోని తెలంగాణ గురుకుల పాఠశాలను సోమవారం అదనపు కలెక్టర్ శ్రీజ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ ఎందుకు సక్రమంగా పెట్టలేదు అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్, కోడిగుడ్లు పెట్టకుండా ఉండటం పట్ల అదనపు కలెక్టర్ శ్రీజ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు మీరు మెనూ పాటించడం లేదు. ప్రభుత్వం ప్రతి రూపాయి పిల్లల అభివృద్ధికి ఆరోగ్యానికి ఇస్తుంది. అలాంటప్పుడు మీరు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూ వలన పెట్టలేదని అన్నారు. బర్డ్‌ఫ్లూ వలన ఎక్కడ మేము పెట్టవద్దని చెప్పలేదు. మన రాష్ట్రంలో లేదు కదా అని అదనపు కలెక్టర్ ప్రశ్నించారు. రికార్డులు పరిశీలించిన ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# సన్న బియ్యం పక్కదారి...!

## - ఈ దందాలో రేషన్ డీలర్లే కీలకం...!

## - అంతా సరిహద్దుల్లోనే దందా...!

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా సివిల్‌సప్లై అధికారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.**




**వైరారూరల్,ఏప్రిల్07,ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా వైరా మండలం చుట్టుప్రక్కల గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా సివిల్‌సప్లై అధికారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ అధికారులు సైతం నామమాత్ర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి నెల మొదటి తేదీలోగా సివిల్‌సప్లై గోదాముల ద్వారా నిర్దేశిత రేషన్ షాపులకు పిడిఎస్ బియ్యం సరఫరా అవుతుంది. అయితే స్టాక్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి న రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెతినత కూడా చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతినెలా 1వతేదీ నుండి 21వ తేదీ వరకు లబ్దిదారుల చౌక దుకాణాల ద్వారా రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా డీలర్లు కొందరు బియ్యం అక్రమ వ్యాపారం చేసే వారితో కుమ్మక్కై రేషన్ షాపుల్లో అక్రమార్కుల సహాయంతో వేలిముద్రలు పొంది ఆటోల ద్వారా తమ అడ్డాకు తరలిస్తున్నారు. వివిధ గ్రామాల్లో పిడిఎస్ రైస్ అక్రమ దందా జోరుగా సాగుతుంది. కొన్ని షాపులో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదులు వెళ్లిన అధికారులు పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

### మండలవ్యాప్తంగా ఇదే పరిస్థితి...

రేషన్ షాపుల నుంచి బియ్యం ప్రైవేటు వ్యాపార చేతులకు మారుతుంది. కొంతమంది లబ్దిదారుల తమ తీసుకున్న బియ్యాన్ని రూ.13ల వరకు గ్రామాల్లో డీలర్లకి అమ్మేస్తున్న పరిస్థితి. రేషన్ మద్యవర్తుల ద్వారా సరిహద్దు గ్రామాలకు తరలిస్తున్నారు. రేషన్ షాప్ డీలర్ కార్డు హోల్డర్‌లతో మాట్లాడి వారి నుంచి వేలిముద్రలు వేయించుకొని పంపిణీ చేసినట్లు రిజిస్టర్ చేసి కిలోకు రూ.15ల నుంచి రూ.20లు చొప్పున బయటి వాళ్లకు అమ్మేస్తున్నారు. పిడిఎస్ బియ్యం పక్కదారి పడుతున్నా అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. వివిధ గ్రామాల్లో పిడిఎస్ రైస్‌ను పట్టుకొని 48(6ఏ) కేసులతో సరిపెడుతున్నారు. పిడిఎస్ రైస్ దందా చేస్తున్న వారిపై, రేషన్ డీలర్లపై అధికారులు కనీసం నిఘా కూడా పెట్టడం లేదనే ఆరోనపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికై రైస్ దందా చేసేవారికి కొమ్ముకాస్తున్నారని ప్రజలు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్న అధికారుల్లో చలనం రావడం లేదు. రేషన్ డీలర్లు సివిల్‌సప్లై కార్యాలయానికి వెళ్లి అధికారులతో మంతనాలు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ సివిల్‌సప్లై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తే కొంతమేరకైనా ప్రజాపంపిణీ వ్యవస్థ పారదర్శకంగా అమలవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దళిత కుటుంబంతో కలిసి సన్న బియ్యంతో వండిన భోజనం చేసిన మట్టా

**పెనుబల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**

దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన రేషన్ సన్న బియ్యం పథకం అమలు జరుగుతున్న నేపథ్యంలో పెనుబల్లి మండలం, కర్రాలపాడులో దళిత కుటుంబాలను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యం గురించి స్వయంగా తెలుసుకొని, కర్రాలపాడు గ్రామానికి చెందిన గొల్లమందల రాములు నివాసం లో రేషన్ సన్న బియ్యం తో వండిన అన్నం ను దళిత కుటుంబంతో కలిసి మట్టా భోజనం చేశారు. ఈ సందర్భంగా కర్రాలపాడు గ్రామస్తులు అందరు పేద ప్రజలకు రేషన్ లో సన్న బియ్యం అందించటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టికి, తుమ్మలకి, పొంగులేటికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు ఎఎంసి వైస్



చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు నూతనంగా కిచెన్ షెడ్ ఏర్పాటు

- లాప్ టాప్, బీరువాలు అందజేసిన పూర్వ విద్యార్థులు

**కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు కాటమనేని రవికుమార్ (లండన్ ), కాటమనేని రమేష్ కుమార్ (లాయర్ ), కాటమనేని సంపత్ కుమార్ తాము చదువుకున్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు నూతనంగా కిచెన్ షెడ్ ను ఏర్పాటు చేయడంతో పాటు, పాఠశాలకు లాప్ టాప్, బీరువాలు అందజేశారు. సుమారు మూడు లక్షల రూపాయలకు పైగా వీరు రోటరీ క్లబ్ వారి సహకారంతో పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం బి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ హాజరై కిచెన్ షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దాతలను అభినందించి అందరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని, చదువుకున్న పాఠశాలకు వితరణ చేయటం ఎంతో మంచి విషయమని దాతలను అభినందించారు. పాఠశాల విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, చంద్రుపట్ల కు తల్లిదండ్రులకు పేరు తేవాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు బాలకొండ రెడ్డి, కల్లూరు ఎండిఓ చంద్రశేఖర్, కల్లూరు మండల విద్యాశాఖ అధికారి నివేదిత, కల్లూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ హరిత, చంద్రుపట్ల గ్రామ పెద్దలు కాటమనేని వెంకటేశ్వరరావు, వల్లభనేని రవి, జక్కంపూడి కిషోర్, మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి విద్యాబుద్ధులు నేర్పండి

- సత్తుపల్లి ఎంవిఐ
- విశ్వశాంతిలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**




ఇప్పటినుంచి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని , పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు అన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో సోమవారం "గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు నిర్వహించారు. ప్రీ ప్రైమరీ తరగతులు ముగించుకొని ప్రైమరీ విభాగంలోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంస పత్రము, మెడల్స్, బొకేతో అభినందించారు. కార్యక్రమానికి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... తన ముగ్గురు సంతానం వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. మనల్ని బట్టి మన పిల్లల ప్రవర్తన ఉంటుందన్నారు. పిల్లలను సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇందుకు తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. పిల్లల ముందు ఉపాధ్యాయులను కించపరిచే విధంగా, చులకన భాగంగా మాట్లాడితే ఆ పిల్లలకు గురువుల పట్ల గౌరవభావం తగ్గుతుందన్నారు. ఇదే జరిగితే చివరకు నష్టపోయేది తల్లిదండ్రులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వశాంతి ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరావు యాజమాన్యం , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తన్మయిశ్రీకి పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

**కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**



భానుడి ప్రతాపానికి గురి కాకుండా ఉండేందుకు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలి అనే సంకల్పంతో చిన్నారి తన్మయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా మామ కళ్యాణ్ కిషోర్ (స్వాగత్ రెస్టారెంట్ కల్లూరు) వారి సౌజన్యంతో సోమవారం కల్లూరు బస్టాండ్ నందు అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున చిన్నారి తన్మయిశ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మజ్జిగ పంపిణీ చేసిన దాత కళ్యాణ్ కిషోర్ కి , వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి

**పెనుబల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండలం, ఏరుగట్ల రామచంద్రాపురం గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా దాదాపు పది ఎకరాలు భూమిని రైతుల కోల్పోవడం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం రైతులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో పెనుబల్లి తహశీల్దార్, గ్రామ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ ప్యాకేజీ 6 క్రింద భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తహశీల్దార్ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెనుబల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కర్రలపాడు గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వడ్లకు బోనస్, గృహలక్ష్మి పథకం 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, వంటి వివిధ పథకాలు అద్భుతమని, కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, ఏవో, ఏఈఓ, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేంసూర్ మండలంలో అకాల వడగండ్ల వాన

- వర్షానికి తడిసిపోయిన ధాన్యం
- రాలిపోయిన మామిడికాయలు
- ఆందోళనలో రైతులు

**వేంసూర్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**



వేంసూరు మండలంలో సోమవారం రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఈదురు గాలులతో,వర్షం భారీ ఎత్తున కురవడంతో కల్లాల్లో ఉన్న దాన్యం పూర్తిగా తడిసిపోయి రైతులు ఏం చేయాలో దిక్కుతోచక ఆందోళన పడుతున్నారు.అదేవిధంగా గాలి వాన కారణంగా మామిడికాయలు రాలిపోయి వడగండ్ల వల్ల రాళ్ల దెబ్బలు తగిలి మామిడికాయలు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఈ క్రమంలో అకాలంగా వచ్చిన వడగండ్ల వాన వేంసూరు మండలంలోని రైతులను పూర్తిగా దెబ్బతీసింది.వర్షాలకు దెబ్బతిన్న రైతులకు తగువిధంగా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మేనమామగా మారి చిన్నారికి అన్నప్రాసన చేసిన ఎస్సై

**నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః**

ఇద్దరు వేర్వేరు మతాలకు, కులాలకు చెందిన నిరుపేద దంపతులు షేక్.షాజిదా, గుంజులూరి జానీలకు జన్మించిన చిన్నారి తేజస్‌కు నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ మేనమామగా మారి వెండిగిన్నెతో అన్నప్రాసన కార్యక్రమంను శ్రీరామనవమి సందర్భంగా స్థానిక శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గతంలో ప్రేమించుకుని వివాహం చేసుకున్న సదరు దంపతులు షేక్.షాజిదా, గుంజులూరి జానీలకు ఇటీవల చిన్నారి బాబు తేజస్‌కు జన్మనిచ్చారు. ఆచిన్నారికి అన్నప్రాసన కార్యక్రమంను జరిపించేందుకు మేనమామ లేరు. దీంతో నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు చొరవ తీసుకుని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్‌కు పరిస్థితిని వివరించి చెప్పారు. దీంతో ఎస్సై పి.సంతోష్ మేనమామగా అవతారమెత్తి సదరు చిన్నారి తేజస్‌కు అన్నప్రాసన చేసి మేనమామ అయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎస్సై పి.సంతోష్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి యర్ర నాగేశ్వరరావు, వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు అప్పన ధనుంజయరావు, షరాబు పవన్‌కుమార్, శ్రీకోనేరు ఆంజనేయస్వామి అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త**



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంటి పరీక్షలు, మానసిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె వైద్యులు శిరీష, నేత్ర వైద్య నిపుణులు రాజేశ్వర్, హెల్త్ సూపర్‌వైజర్స్ సిహెచ్‌ఓ జి. భాస్కర్, పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, సూపర్‌వైజర్ సత్యవతి, ఎఎన్‌ఎంలు విజయలక్ష్మి, జ్యోతి, టీచర్లు కోటేశ్వరి, మీనా, ఆశా కార్యకర్త రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు



**వైరా,ఏప్రిల్07,ప్రభాతవార్త:**

ప్రజల పక్షాన పోరాడే వారిని పోలీసులతో నిర్బంధించి ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గిరిజన ట్రైకర్ రుణాలు వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘాల జేఏసి ఆధ్వర్యంలో చలో గిరిజన సంక్షేమ భవన్ హైదరాబాద్ ముట్టడి పిలుపులో మేరకు ముందస్తుగా వైరా పోలీసులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రంను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం తెల్లవారుజామున నుంచి గృహ నిర్బంధం చేసి అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనులకు గత మూడు సంవత్సరాల క్రితం 30వేల మంది గిరిజనులకు మంజూరైన రూ.219కోట్ల ట్రైకార్ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసి గిరిజన నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడాన్ని నిరసిస్తూ చటో హైదరాబాద్ వెళ్లే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమంగా గృహ నిర్బంధం చేసి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాడే వాళ్లను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం పోలీసుల ద్వారా నిర్బంధం ప్రయోగించడం ఏ మాత్రం మంచిది కాదని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## -ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః**



రైతాంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొత్తకొత్తూరు, ఆరెగూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ధాన్యం మొదటి గ్రేడ్ రకంకు ధర రూ.2320లు, రెండవ గ్రేడ్ రకంకు ధర రూ.2300లు చెల్లిస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం తేమశాతం లేకుండా ఆరబెట్టుకుని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఏఇవో అరవింద్, సూపర్‌వైజర్ గోపి, ఇంచార్జ్ నవీన్, సుజాత, మేనేజర్ కే.సందీప్, రైతులు కోలేటి నాగేశ్వరరావు, దొంతగాని నాగేశ్వరరావు, గోరెంట్ల కృష్ణయ్య, బోయిన శేషగిరి, బొజ్జ సుజాత, కొమ్మినేని శ్రీదేవి, తూనికపాటి లక్ష్మణాచారి, బోయిన బాబు, తమ్మినేని ఆంజనేయులు, గోరెంట్ల వెంకయ్య, వడ్లమూడి రామచంద్రం, అప్పారావు, మీగడ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన

**తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సిహెచ్‌ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, స్టాఫ్ నర్స్ కళావతి, ఎఎన్‌ఎం సునీత, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# జీళ్ళ చెరువులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**కూసుమంచి, ఏప్రిల్ 7 ( ప్రభాతవార్త ) :**



రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని సీతారామాలయం రోడ్డు బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన నిధులతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక సీసీ రోడ్లు మంజూరు చేశారని, జీళ్ళచెరువులో ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు మరింత గ్రామాభివృద్ధి జరుగుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, పెంద్ర నాగేష్, గుమ్మడెల్లి నరేష్, గుమ్మడెల్లి వెంకన్న, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి వీరబాబు,గుమ్మడెల్లి గణేష్, గుమ్మడెల్లి ఉపేందర్, పెంద్ర కుమార్, పెంద్ర ఎర్రయ్య, పెంద్ర రవి, గ్రామస్థులు కత్తి గోపయ్య, వల్లెపు గోపయ్య, గోపి వీరయ్య, గండికోట వెంకట్రావ్, అంజి గ్రామస్థులు పాల్గొన్నారు.

# రామ్‌కో కంపెనీ ఆధ్వర్యంలో 5వేల మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ



**నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః**

శ్రీరామనవమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం, కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం, బైరిగిగుట్ట వద్ద గల శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంతో పాటు ఇతర దేవాలయాల నందు జరిగిన శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వేడుకలను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామంకు చెందిన ధనలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ యజమాని, రామ్‌కో కంపెనీ సిమెంట్ డీలర్ యెండూరి బ్రహ్మం ఆధ్వర్యంలో రామ్‌కో సిమెంట్ కంపెనీ ప్రతినిధులు భక్తులకు 5వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో సిమెంట్ కంపెనీ ప్రతినిధులు కరీముల్లా, పవన్‌కళ్యాణ్, భక్తులు పాల్గొన్నారు.

# పనిగంటలు పెంచి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

- సమష్టికృషితో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి
- సింగరేణి ఉద్యోగుల సౌలభ్యం కొరకే షిఫ్ట్ సమయాల్లో మార్పు
- మణుగూరు ఏరియా నుంచి షిఫ్ట్ సమయాల మార్పు ప్రారంభించాలి
- ఈ ఏడాది నుంచే పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో సీబీఎస్ఈ అమలు
- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం





**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్07 :**

పనిగంటలు పెంచుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. సోమవారం మణుగూరు ఏరియాలో పీకేఓసీ-2, పీకేఓసీ-4, కేపీయూజీ మైన్, ఓసీలను సందర్శించి పరిశీలించారు. పీకేఓసీ-2 వద్ద సైట్ఆఫీసును ప్రారంభించి మొక్కలు నాటారు. కేపీయూజీ మైన్ సందర్శించి రెస్క్యూ స్టేషన్ను, పీకేఓసీ-4 వద్ద ఫ్రీవే ట్రక్ లోడింగ్ సిస్టంను ప్రారంభించారు. యాంత్రిక సామర్థ్యం వినియోగంలో ఉత్తమ గని అవార్డు అందుకున్నందుకు పీకేఓసీ కార్మికులను, సూపర్వైజర్లను అధికారులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలన్నారు. మణుగూరు ఏరియా 2024-25 వార్షిక బొగ్గు ఉత్తత్పి అధిగమించినందుకు, ఏరియాలో ఒకేరోజు 1.05 క్యూబిక్మీటర్ల ఓబీని వెలికితీసి రికార్డు సృష్టించినందుకు ప్రత్యేకంగా కార్మికులను, సూపర్వైజర్లను అధికారులను అభినందనలు తెలిపారు. 2024-25 వార్షిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలో 69మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రైవేటు సంస్థలు, కోలిండియా నుంచి సింగరేణికి గట్టిపోటీ ఎదురవుతుందని, పోటీని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సహకారంతో కొత్త బొగ్గు బ్లాకులను పొందేందుకు కృషిచేస్తున్నా మన్నారు. ప్రస్తుత ఉత్పత్తి సంవత్సరంలో ఒరిస్సాలోని నైనికోల్బ్లాకుతో పాటు కొత్తగూడెం వీకే గని, ఇల్లందులోని రొంపేడు ఓసీ, బెల్లంపల్లి ఏరియాలోని గోల్లేటి ఓసీని ప్రారంభించుకొని అధిక ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇప్పటికే 245.5 మెగావాట్ల సోలార్ప్లాంట్లను సింగరేణి మొత్తం మీద ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దీనిని కనీసం వెయ్యి మెగావాట్లకు చేర్చాలని ఆలోచిస్తున్నామన్నారు. రాజస్థాన్లో థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా వివిధరంగాల్లో వ్యాపార విస్తరణ దిశగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. 2025- 26 సంవత్సరానికి 72మిలియన్టన్నుల నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి సాధించాలంటే ప్రతిఒక్కరు తమ విధి నిర్వహణలో రోజుకు 8గంటలు సంపూర్ణంగా పనిచేయడంతో పాటు ఉపరితల గనుల్లో కోట్లాది రూపాయలతో కొనుగోలుచేసిన భారీయంత్రాల వినియోగాన్ని రోజుకు కనీసం 22గంటలకు పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కోలిండియా వంటి సంస్థల్లో రూ.1000కే ఒక టన్ను బొగ్గు అమ్మకం ధర ఉండగా.. అదే సింగరేణిలో అదే బొగ్గు రూ.4000లు ఉందన్నారు. సింగరేణి బొగ్గును కొనేందుకు వినియోగదారులుఅంతఆసక్తి చూపడం లేదన్నారు. అన్నిరాష్ట్రాల నుంచి రైలు మార్గాలు విస్తరిస్తున్నందున వినియోగదారులకు తక్కువధరకే బొగ్గు దొరుకుతుండడం కూడా మన బొగ్గు అమ్మకంపై ప్రభావం చూపుతుందన్నారు. 2026 సంవత్సరంలో ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు 12వ వేజ్బోర్డు ద్వారా వేతనాలు పెరిగే అవకాశముందన్నారు. దానివలన సంస్థపై రూ.1500కోట్ల భారం పడనుందన్నారు. షిఫ్ట్ సమయాలు మార్చడం వలన ఉద్యోగులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. దీన్ని మణుగూరు నుంచే ప్రారంభించాలన్నారు. ఉద్యోగులు, యూనియన్ల నాయకులు సహకరించాలన్నారు. ఓబీ డిపార్ట్మెంట్ ఉద్యోగుల ద్వారా వెలికితీసేందుకు సుమారు 1క్యూబిక్ మీటరుకు రూ.500 ఖర్చవుతుందని, అదే ఆఫ్లోడింగ్ ఉద్యోగులతో వెలికితీసేందుకు రూ.200ఖర్చు అవుతుందన్నారు. సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సింగరేణీయులందరూ రక్షణ పరిధిలో పనిచేస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడుతూ వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టి వ్యాపార అభివృద్ధికి పాటుపడాలన్నారు. తద్వారా వచ్చే లాభాల్లో యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీటవేస్తూ మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. . ఇప్పుడు సింగరేణి సంస్థకు లాభాలు సుమారు రూ.5వేల కోట్లు వచ్చే అవకాశం ఉందని మణుగూరు ఏరియా నుంచే ముందుగా ప్రకటిస్తున్నాని అన్నారు. పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు ఈ విద్యాసంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఏరియా ఆస్పత్రి నందు స్పెషలిస్ట్ డాక్టర్లు గైనకాలజిస్ట్, పీడియాట్రీషియన్లను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం(ఎంఎస్) సురేష్, జీఎం(రెస్క్యూ) కె.శ్రీనివాసరెడ్డి, ఎస్వోటూ డైరెక్టర్ కేవీ రావు, ఏజీఎం(ఐఈ) బొజ్జా రవి, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, కేపీయూజీ ఏజెంట్ టి.వీరభద్రరావు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏఎస్వో వెంకట్రావు, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, సురేష్, రమణారెడ్డి, నర్సింహారావు, జి.వెంకటేశ్వర్లు, కట్టా శ్రీనివాస్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సీఎంవోఏఐ ప్రతినిధి కృష్ణమూర్తి, ఉద్యోగులు, కార్మికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సారూ వచ్చారు ... వెళ్ళారు...



-గత హామీలపై నోరు మెదపని ముఖ్యమంత్రి -సీఎం నోట పలకని భద్రాద్రి అభివృద్ధి
-పాకులాటకే పరిమితమైన ఎమ్మెల్యేల తీరు-భద్రాద్రిలో బాహుబలి కరకట్ట ఏమైంది ..?
-సీఎం పర్యటనను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన ఎమ్మెల్యేలు
-భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని సమస్యలపై నివేదిక ఇచ్చారా ..?
-సరిహద్దు సమస్యలపై ఇచ్చిన హామీ ఏమైంది..? -దక్షిణ అయోధ్య అభివృద్ధిపై స్పష్టతేది ..?





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పర్యటన ఇలా వచ్చారు ... అలా వెళ్ళారు అన్న చందంగా సాగింది. ముఖ్యమంత్రి ఆదివారం హైద్రాబాద్ నుంచి ప్రత్యేక హెలీకాప్టర్లో బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ పీఎస్పీడీ ఆవరణంలోని హెల్ప్యాడ్ గ్రౌండ్కు చేరుకున్న సీఎంకు అధికారపార్టీకు చెందిన స్థానిక భద్రాచలం, పినపాక ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికారు. బీపీఎల్ గెస్ట్హౌస్లో ముఖ్యమంత్రిని జిల్లామంత్రులతో కలిసి ముచ్చటించారు. స్వయాన ముఖ్యమంత్రి నుంచి 30 నిమిషాల సమయం లభించినా స్థానిక నియోజకవర్గాల్లో పాతుకుపోయిన సమస్యలపై కానీ, అభివృద్ధి పనులపై కానీ నివేదిక సమర్పించి కళ్యాణం అనంతరం ఒక ప్రకటన కూడా చేయించకపోవడం ఎమ్మెల్యే వైఫల్యమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కనీసం భద్రాచలంలో ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నోటఇచ్చిన హామీలలో ప్రధానమైన బహుబలి కరకట్ట, సరిహద్దు సమస్యలు, అయోధ్య మాదిరి భద్రాద్రి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానన్న హామీలపై స్పష్టత కానీ ఇప్పించడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలోనే ప్రధానమైన మంత్రిత్వశాఖలు కలిగిన, అపారమైన అనుభవం కలిగిన ముగ్గురు మంత్రులు ఉండి కూడా ముఖ్య మంత్రి తో ఒక్క ప్రకటన కూడా చేయించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ముఖ్యమంత్రి పర్యటన ఆద్యాంతం ఇటు ఎమ్మెల్యే, ఇటు మంత్రులు కూడా వారి వ్యక్తిగత ఆరంభరాలకే ప్రాధాన్యత ఇచ్చారే తప్ప ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కానీ, రాష్ట్ర విభజన అనంతరం భద్రాద్రి ఉనికినే కోల్పోయిన సమస్యలపై కానీ, గత హామీల అమలుపై కానీ ఏ ఒక్కరు ప్రయత్నం చేసి ముఖ్యమంత్రి చేత ఒక స్పష్టమైన హామీని ఇప్పించలేకపోయారని ప్రతిపక్షాలు దుయ్యబడుతున్నాయి. వరదలువస్తేఈరెండు నియోజకవర్గాలకు భారీ స్థాయిలో ప్రభావితం అవుతాయి. ఇటీవల కేవలం పోలవరం నిర్మాణంలో కాపర్డ్యాం నిర్మాణానికే రెండు దఫాలు జలప్రళయం సృష్టిస్తే ఇంకా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి నిర్మాణం అయితే ఒక గోదావరి పరివాహక ప్రాంత ప్రజల పరిస్థితి ప్రశ్నార్థకం. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులుగా మారుతారు. ఇప్పటికే గోదావరి సమీప ప్రాంత ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. నేటి వరకు పోలవరం ముంపు వలన ఈ నియోజకవర్గాల్లో అనేక గ్రామాలు జలసమాధి కానున్నాయి. అట్టి గ్రామాల పురోగతిపై ఒక స్పష్టమైన కార్యాచరణ తయారు చేసి సీఎం దృష్టికి తీసుకెళ్తారని ప్రజలు ఆశించారు. భద్రాచలంలో ముంపు కాలనీ వాసులకు డబుల్బెడ్రూం ఇళ్ళులు ఏర్పాటుపై స్పష్టమైన హామీ లభిస్తుందని ఆశించారు. కేవలం ఇప్పటి వరకు కేసీఆర్ హయాంలో కట్టిన డబుల్బెడ్రూంలను కేటాయించి చేతులు దులుపుకున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. గతంలో భద్రాద్రి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన కలిగిన మంత్రి తుమ్మల సీఎం పర్యటనలో ముందుండి సీఎం దృష్టికి భద్రాద్రి వాసులు చాలా ఆశతో ఎదురుచూశారు. కానీ మంత్రి తుమ్మల సైతం పక్క జిల్లాల నుంచి రామయ్య కళ్యాణాన్ని చూడడానికి వచ్చే మంత్రిలా ప్రవర్తించారే తప్ప ఇది నా ప్రాంతం భద్రాద్రిపై అభివృద్ధిపై తనకు ఆది నుంచి ప్రత్యేకమైన ముద్ర ఉంది... ఈ ప్రాంత సమ స్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సీఎంతో ప్రకటన చేపిస్తారని ఎదురుచూసిన ప్రజల చూపులు చూపులుగానే మిగిలిపోయాయి. మంత్రి తుమ్మల మునుపెన్నడూ ఈ విధంగా ప్రవర్తించలేదని, దీని వెనుక ఆంతర్యం ఏమిటోనని.. ఉమ్మడి జిల్లాలోని మంత్రుల మధ్య ఆధిపత్యపోరే కారణమా అని జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా సీఎం సారు పర్యటన కేవలం కళ్యాణ క్రతువుకే పరిమితం అవ్వడం ఈ ప్రాంత వాసుల ఆశలు అడియాశలు చేసినట్లు చేసిందని పలువురు పేర్కొంటున్నారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడిగా జక్కంపూడి కిషోర్

**తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త**

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా జక్కంపూడి కిషోర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైద్రాబాద్లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ క్లబ్లో ఆలిండియా ఉపాధ్యక్షుడు డిబిఎన్. రెడ్డి స్టేట్ చైర్మన్ సురేందర్లు కిషోర్తో పాటు ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. బిల్లుపాడు గ్రామానికి చెందిన దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడుకిషోర్ దశాబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారు. పనుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఉత్తమ కాంట్రాక్టర్గా కిషోర్ గుర్తింపు పొందారు. కిషోర్తో పాటు వైస్ చైర్మన్గా బాలసాని విజయ్, కార్యదర్శిగా బోడపట్ల సైదారావు, జాయింట్ సెక్రటరీగా గొల్లపూడి మురళీమోహన్, కోశాధికారిగా మారం హర్షవర్ధన్రెడ్డితో పాటు మరో 9 మంది ఎంపికయ్యారు. కిషోర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. జిల్లాలో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతిష్ఠ పెంచేలా కృషి చేస్తానని అధ్యక్షుడిగా ఎంపికైన కిషోర్ ప్రభాతవార్తతో అన్నారు.

